FOR ADS......
ఆకాంక్ష
CONTACT: 8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :163 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ సోమవారం- 02 - ఫిబ్రవరి - 2026

## ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్- 22శాతం పెరిగిన డిఫెన్స్ బడ్జెట్



### రక్షణ రంగానికి భారీగా బడ్జెట్ కేటాయించిన నిర్మలమ్మ

### గతేడాదితో పోలిస్తే ఈ సారి ఎక్కువ మొత్తం కేటాయింపు

ఢిల్లి : భారత్‌కు ఓ వైపు పాక్, మరో వైపు చైనా, బంగ్లాదేశ్ నుంచి పెరుగుతున్న భద్రత సవాళ్ల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో రక్షణ బడ్జెట్‌ను పెంచింది. ఆపరేషన్ సిందూర్‌తో అత్యాధునిక యుద్ధతంత్రం అవసరాలను గుర్తించిన భారత్ అందుకు తగ్గట్లు కేటాయింపులను చేసింది. గతేడాది రక్షణ రంగానికి రూ.6.81లక్షల కోట్లు కేటాయించగా, ఈసారి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించింది. ముఖ్యంగా రక్షణ దళాల ఆధునికీకరణకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేసి దాదాపు 22 శాతం కేటాయింపులను పెంచింది.

రక్షణ రంగానికి పెద్దపీట

రక్షణ రంగానికి కేటాయించిన మొత్తం మూలధన వ్యయాన్ని మిగతా..2లో

## 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే..




### వరుసగా 12వ ఏడాది కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు.

హైదరాబాద్: వరుసగా 12వ ఏడాది కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆదివారం కేంద్ర బడ్జెట్ పై ఎక్స్ వేదిక స్పందించారు. పన్నెండేళ్లుగా తెలంగాణను మోసం చేయడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటూ ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారు కానీ ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విభజన హామీలు సహా మిగతా..2లో

### ఫోన్ ట్యాపింగ్ కేసు - 4 గంటలుగా

## కేసీఆర్ ను ప్రశ్నిస్తున్న సిట్



- ★నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ
- ★పలు డాక్యుమెంట్లతో కేసీఆర్ ఇంట్లోకి వెళ్లిన సిట్ అధికారులు
- ★కేసీఆర్ నివాసం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్: పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) అధికారులు 4 గంటలుగా విచారణ చేస్తున్నారు. కేసీఆర్ విచారణను ఆడియో, వీడియో రూపంలో ఐదుగురు ఉన్నతాధికారుల సిట్ బృందం రికార్డింగ్ చేస్తోంది. మిగతా..2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- యూనియన్ బడ్జెట్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు.
- రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని పలు మార్లు కేంద్రాన్ని కోరినా కేటాయింపులు చేయలేదని విమర్శించారు.
- ఫార్మా రంగంలోనూ బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత దక్కలేదన్నారు.
- ఎలక్ట్రానిక్స్ రంగానికి రూ. 47 కోట్లు ఇస్తున్నామని బడ్జెట్‌లో పేర్కొన్నారు.



హైదరాబాద్: : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు చేయకపోవడం దారుణం అని, కేంద్రం తీరు చాలా నిరాశపరిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని పలు మార్లు కేంద్రాన్ని కోరినా కేటాయింపులు చేయలేదని విమర్శించారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి రూ. 47 కోట్లు ఇస్తున్నామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కానీ ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్.. అయినా నగరాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం ఫార్మా రంగారానికి ప్రసిద్ధి అని కోవిడ్ సమయంలో కీలక ఔషధాలను ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఎగుమతి చేసిందని గుర్తు చేశారు. ఫార్మా రంగంలోనూ బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత దక్కలేదన్నారు. క్రీడారంగంలోనూ తెలంగాణకు అన్యాయమే జరిగిందని క్రీడా రంగంపైనా తెలంగాణ చాలా ఫోకస్ పెట్టి క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించామన్నారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ సెంట్రిక్, దాన్ని కూడా ముంబైకి తరలించారని విమర్శించారు.

మిగతా..2లో

### ఏబీఎన్‌పై దాడిని ఖండించిన

## కేంద్రమంత్రులు




- బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు.
- ఈ దాడిని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై ఇవాళ(ఆదివారం)

### దేశ సంక్షోభంపై మోదీ సర్కార్

## గుడ్డిగా వ్యవహరిస్తోంది'




- ★కేంద్ర బడ్జెట్ పై రాహుల్ గాంధీ విమర్శలు
- ★కేంద్ర బడ్జెట్-2026పై కాంగ్రెస్ అగ్రనేతల విమర్శలు- వాస్తవ సంక్షోభాలను విస్మరించారని రాహుల్ మండిపాటు
- ★యువతకు ఉద్యోగాలు లేవు, పొదుపు ఆవిరైపోతోంది- అసమానతలు బ్రిటిష్ కాలం నాటికంటే దారుణం

### బడ్జెట్ లో పర్యావరణ

## పరిరక్షణకు ప్రాధాన్యం

- ❖ సేవారంగం విస్తరణతోనే వికసిత్ భారత్ సాధ్యం
- ❖అరుదైన ఖనిజాలు వెలికితీతకు ప్రాధాన్యత ఇచ్చాం
- ❖దిగుమతులకు ఉపయోగపడేలా 3 కెమికల్ పార్కులు తెస్తున్నాం
- ❖మీడియాతో మాట్లాడిన నిర్మలా సీతారామన్




ఢిల్లి : కేంద్ర బడ్జెట్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత వేగం ఇవ్వడమే తమ ప్రధాన లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. బడ్జెట్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దీర్ఘకాలిక అభివృద్ధికి నిర్మాణాత్మక సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం, నగరాల అభివృద్ధి, స్వదేశీ తయారీకి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. "ఆర్థిక వృద్ధి నిలకడగా కొనసాగాలంటే పటిష్ఠమైన ఎకోసిస్టమ్ అవసరం. అందుకోసం నిర్మాణాత్మక సంస్కరణలు ఇప్పటికే ప్రారంభించాం.

### బడ్జెట్‌లో ఆత్మనిర్భర్

## భారత్‌కు కేటాయింపులు

- ❖వికసిత్ భారత్ కు రోడ్‌మ్యాప్‌గా కేంద్ర బడ్జెట్
- ❖త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది



ఢిల్లి : కేంద్ర బడ్జెట్ భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్‌గా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. 2047 మిషన్ లక్ష్యాల మేరకు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిందని అన్నారు. సంస్కరణలను బలోపేతం చేయటంతోపాటు వికసిత్ భారత్ నిర్మాణానికి రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని, చరిత్రాత్మక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టాం. బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశాం. కేంద్ర బడ్జెట్ ద్రవ్యలోటును నియంత్రిస్తుంది. మిగతా..2లో

### మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై

## టీడీపీ కార్యకర్తల దాడి




- ★విజయవాడ ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- ★నివాసానికి నిప్పు పెట్టి, ఫ్లెక్సీలను తగులబెట్టిన ఆందోళనకారులు
- ★చంద్రబాబు, లోకేశ్‌పై వ్యాఖ్యలకు నిరసనగా ఈ ఘటన
- ★భారీగా మోహరించిన పోలీసులు, పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం

## రామగుండంలో మకతికతికమాక రాజకీయాలు

- ●ఒక్క పార్టీలో ఉంటూనే కుటుంబంలో ఒకరు మరొక పార్టీ గుర్తుతో పోటీ...
- ●అసలు ఏ పార్టీ నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కాని పరిస్థితి...
- ●సింగరేణి గనుల నిలయంలో అంతా గందరగోళమే...
- ●రంగు రాజయ్య సీనియర్ జర్నలిస్టు...




**ఆకాంక్ష 01:** సింగరేణి గనులకు పుట్టినిల్లుగా, రాష్ట్ర రాజకీయాల్లో కీలక కేంద్రంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం మరోసారి రాజకీయ గందరగోళానికి వేదికగా మారింది. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ జరుగుతున్న పరిణామాలు రాజకీయ విశ్లేషకులతో పాటు సామాన్య ప్రజలను కూడా ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఏ పార్టీ నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో, ఎవరు ఎవరికి మద్దతుగా ఉన్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.ప్రతి ఎన్నిక రామగుండంలో ఆసక్తికరంగా మారుతుందని ఇక్కడి రాజకీయ వర్గాల అభిప్రాయం. ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో ఆ ఆసక్తి గందరగోళంగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలోకి



దిగుతుండగా, అసలు రాజకీయ సమీకరణలే తలకిందులైనట్టుగా కనిపిస్తున్నాయి. ఒకే పార్టీలో కొనసాగుతూ మరొక పార్టీ గుర్తుపై పోటీ చేయడం, అధికారికంగా బీఫామ్ పొందిన అభ్యర్థికి ఎదురుగా అదే పార్టీకి చెందిన మరో వ్యక్తి బరిలోకి దిగడం వంటి పరిణామాలు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి.పార్టీ టికెట్ ఆశించి చివరి వరకు ఎదురుచూసిన

## సత్యమే గెలిచింది..

## నిజాయతీ నిలిచింది

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

### దీనిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి, టీడీపీ సీనియర్ నేత అచ్చెన్నాయుడు స్పందించారు.



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ కేసులో సీఎం చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో చంద్రబాబుకు ఈడీ క్లీన్‌చిట్ ఇవ్వడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆయన నిష్కళంకమైన రాజకీయ ప్రస్థానానికి దక్కిన గొప్ప విజయమిదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'సత్యం, న్యాయం మీద నిలబడే నాయకుడు చంద్రబాబు అని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది. స్కిల్ కేసులో ఆయనకు ఎలాంటి సంబంధంలేదని ఈడీ స్పష్టం చేయడం మా అందరికీ గర్వకారణం. గత ప్రభుత్వం ఎన్ని కక్షపూరిత కుట్రలు చేసినా.. చట్టానికి గౌరవమిచ్చి ధైర్యంగా నిలిచిన నాయకత్వం ఆయనది. విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు

మొదటి పేజి తరువాయి

# రామగుండంలో మకతికతికమాక రాజకీయాలు

కొందరు నేతలకు బీఫామ్‌లు దక్కకపోవడంతో, వారు ఇతర పార్టీల గుర్తులపై పోటీకి సిద్ధమవుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనివల్ల ఓటర్లలో తీవ్ర అయోమయం నెలకొంది. ఒకే వ్యక్తి ఒక పార్టీ పేరు చెబుతూ, బ్యాలెట్‌లో మాత్రం మరో పార్టీ గుర్తుతో కనిపించడం ప్రజలను తప్పుదారి పట్టించే పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత పార్టీ నాయకత్వం మౌనం పాటించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఇది పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు కాదా? అయితే క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తున్నాయి. క్రమ శిక్షణకు పెద్దపీట వేస్తామని చెప్పుకునే పార్టీలే ఇలాంటి ఉల్లంఘనలపై స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.మరోవైపు, ఒకే పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉండటం వెనుక కొందరు నాయకుల వ్యూహాత్మక ఆలోచనలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. సొంత పార్టీ అభ్యర్థిని ఓడించేందుకు తెరవెనుక మద్దతు ఇస్తున్నారన్న విమర్శలు రాజకీయంగా వేడి పెంచుతున్నాయి. ఇది గ్రూపు రాజకీయాలకు నిదర్శనమా? లేక భవిష్యత్ రాజకీయ లెక్కల కోసమేనా అన్నది స్పష్టత లేని ప్రశ్నగానే మిగులుతోంది. ఇదిలా ఉంటే ఓవైపు ఓ వ్యక్తి ఒక పార్టీలో ఉంటే ఆ వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యులు మాత్రం మరో పార్టీ గుర్తు మీద నామినేషన్ వేయడం పట్ల అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఈ మకతిక తికమాక రాజకీయాల మధ్య అసలు నష్టపోయేది ఎవరు అన్న ప్రశ్నకు సమాధానం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. అది సామాన్య ఓటరే. ఎవరిని నమ్మాలి, ఎవరికీ ఓటు వేయాలన్న దానిపై స్పష్టత లేక ప్రజలు అయోమయంలో పడుతున్నారు. కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు రామగుండం రాజకీయాలకు కొత్త దిశ చూపుతాయా? లేక ఈ గందరగోళం మరింత లోతుగా మారుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# సత్యమే గెలిచింది.. నిజాయతీ నిలిచింది

చేసిన వారికి చెంపపెట్టు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువతకు ఉపాధి కల్పించాలని ఆయన తెచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ ఆలోచనను జగన్ అండ్ కో రాజకీయం చేశారు. అటు ఏపీ సీఐడీ, ఇటు ఈడీ రెండూ ఆయన పాత్రలేదని తేల్చడం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనం.

## మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై టీడీపీ కార్యకర్తల దాడి

అమరావతి : విజయవాడ సమీపంలోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ నివాసాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముట్టడించాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. తొలుత ఇంటిపై రాళ్లతో దాడి చేసి, ఆ తర్వాత ఇంటికి నిప్పుపెట్టారు. ఇంటి చుట్టూ ఉన్న వైసీపీ ఫ్లెక్సీలను కూడా దగ్ధం చేశారు. దాడి సమయంలో జోగి రమేశ్ ఇంట్లో లేరు. ఈ ఘటనలో ఇంటి మొదట అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని శాంతింపజేసేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే ఇంటికి మాత్రం తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ఏబీఎన్‌పై దాడిని ఖండించిన కేంద్రమంత్రులు

బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కేంద్రమంత్రులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు.

### దాడి మంచి సంప్రదాయం కాదు: కిషన్‌రెడ్డి

మీడియా ప్రతినిధిపై దాడి మంచి సంప్రదాయం కాదని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ దీన్ని ఖండించాలని కోరారు. బాధ్యతగల రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో మీరు పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నారని.. ఇది మంచి సంస్కృతి కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ గుండాల తీరు బాధకరం: బండి సంజయ్

తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై టీఆరెస్ కార్యాకర్తల దాడి అమానుషమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ గుండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

# బడ్జెట్'లో తెలంగాణకు అన్యాయం

### ప్రజలు అంతా గమనిస్తున్నారు:

సెమీ కండక్టర్ల పరిశ్రమలకు తెలంగాణ ఎంతో అనుకూలంగా ఉందని తెలంగాణకు ఈ పరిశ్ర ఒక్కటైనా కేటాయించాలని మోడీని ఎన్నో సార్లు అడిగామన్నారు. ఎన్ని సార్లు అడిగినా సెమీ కండక్టర్ల పరిశ్రమ విషయంలో తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. పేరు మార్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ అన్యాయాన్ని పార్లమెంట్ లోప్రశ్నించాలని నిర్ణయించామన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి మరోసారి విజ్ఞప్తి చేస్తారు. ద్రవ్యలోటు పరిమితిని 4 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశామన్నారు. ద్రవ్యలోటు పరిమితిని కేంద్రం 4.3 శాతానికి పెంచుకున్నదని.. రాష్ట్రాలకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. పార్టీలకు అతీతంగా కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. ఎకానమీ పెరగడానికి అవసరమయ్యేవి ఇవ్వలేదని విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు - 4 గంటలుగా

# కేసీఆర్ ను ప్రశ్నిస్తున్న సిట్

కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ అంశంలో సిట్ అధికారులు పలు ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ విచారణ రెండో అంతస్థులోని ఓ గదిలో జరుగుతోంది. అంతకు ముందు పలు డాక్యుమెంట్లు, పరికరాలతో సిట్ అధికారులు కేసీఆర్ నివాసంలోకి వెళ్లారు. సిట్ విచారణ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నందినగర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.ఎవరూ ఇంట్లోకి వెళ్లకుండా ఆంక్షలు : పోలీసులు నందినగర్ లోని సున్నితమైన ప్రదేశాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టారు. కేసీఆర్ నివాసం లోపలికి కుటుంబసభ్యులు, సిట్ అధికారులను మాత్రమే అనుమతించారు. బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, అనుచరులు ఎవరూ ఇంట్లోకి రాకుండా ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా కేసీఆర్ నందినగర్ నివాసం వద్ద పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. మరోవైపు కేసీఆర్ నందినగర్ కు రాకముందు నుంచే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అక్కడి నివాసంలోనే ఉన్నారు. బీఆర్ఎస్‌వీ నాయకుల ఆందోళనతో హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ ముందు ఉద్రిక్తత వాతావరణం తలెత్తింది. నల్ల జెండాలతో మినిస్టర్ క్వార్టర్స్‌ను ముట్టడించారు. మంత్రుల నివాస ప్రాంగణం లోపలికి బీఆర్ఎస్‌వీ నేతలు చొచ్చుకెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, తుంగ బాలులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. సచివాలయం ముందు నిరసన : కేసీఆర్‌ను సిట్ ప్రశ్నించడాన్ని ఖండిస్తూ పలువురు బీఆర్ఎస్ నేతలు సచివాలయం ముందు నిరసనకు దిగారు. సెక్రటేరియట్ ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.దుర్వినియోగం చేశారు : దేశ భద్రత కోసం, ఉగ్రవాద నిర్మూలన కోసం ఫోన్ ట్యాపింగ్ ఉంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం దానిని దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం, రాజకీయ కక్షలకు ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకున్నారని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే సమాచారంతో అక్కడ భద్రత పెంచి పోలీసులను మోహరించారు. సీఎం, మంత్రుల నివాసాలను బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే అనుమానంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

## 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే..

తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులన్నింటినీ పెండింగ్‌లో పెట్టారని విచారం వ్యక్తం చేశారు. స్థిరత్వం, క్రమశిక్షణ, వృద్ధి అంటూ నినాదాలు చెప్పే బీజేపీ పెద్దలు ఎందుకు తెలంగాణ విషయంలో వివక్ష చూపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

ఇజ్రాయెల్ నుంచి ట్యాపింగ్ పరికరాలు తెచ్చారా? కేసీఆర్ విచారణపై మంత్రి వాకిటి కీలక వ్యాఖ్యలు

### 8 మంది ఎంపీలను ఇస్తే..

తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మాత్రం గుండుసున్నా ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధులు రావాల్సిన దానికి బదులు పెండింగ్ ఫైల్స్ వస్తున్నాయన్నారు. 34 వేల 367 కోట్ల తో చేపట్టాల్సిన రీజినల్ రింగ్ రోడ్, హైవేలు, రేడియల్ రోడ్లకు నిధులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వలేదన్నారు. కొత్త రైల్వే లైన్స్ కు క్లియరెన్స్ లు ఇవ్వకపోగా, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించారని మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన ఐఐఎం, 16 నవోదయ విద్యాలయాలు, 9 కేంద్రీయ విద్యాలయాలను ఇవ్వడం లేదన్నారు. విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు ఏమీ ఇవ్వలేదన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే తెలంగాణకు బీజేపీ చేసిన అన్యాయాల జాబితా చాంతాడంతా ఉందన్నారు. ప్రధాని మోడీ చెప్పే కో ఆపరేటివ్ ఫెడరలిజం

# ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం... ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట

మొదటి పేజి తరువాయి

ఈ బడ్జెట్ ఉందని, ఇది 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఆర్థిక మంత్రి సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, దేశానికి సరైన దిశానిర్దేశం చేసేలా ఉందని కొనియాడారు.

### రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట

ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు కీలకమైన హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగళూరు-చెన్నై) ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు వంటి కీలక ప్రాంతాలు అనుసంధానమవుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో ఉన్న 'రేర్ ఎర్త్ కారిడార్' ద్వారా విలువైన ఖనిజాలను వెలికితీసి, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు. ఐఎస్ఎం 2.0 కింద సెమీకండక్టర్ల కోసం రూ.40 వేల కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి



దోహదపడతాయని పేర్కొన్నారు. డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఒక చారిత్రక నిర్ణయమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల భారత్ గ్లోబల్ డేటా హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విశాఖకు గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయని గుర్తుచేశారు. ఈ డేటా సెంటర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధికి ఊతమిచ్చి, భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో బిల్ గేట్స్ కూడా అమరావతిలో పర్యటించనున్నారని, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నెక్స్ట్ జెన్ టెక్నాలజీలకు ఏపీ చిరునామాగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం

కేంద్ర బడ్జెట్‌లో అరకు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని చేర్చడం హర్షణీయమని సీఎం అన్నారు. దీంతోపాటు పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించడం వల్ల ఫ్లెమింగో వంటి అరుదైన పక్షుల సంరక్షణకు, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్, అంతర్గత జలరవాణాకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి ఉద్యాన పంటలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా రాయలసీమను ప్రపంచంలోనే అత్యుత్తమ హార్టికల్చర్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని, 'పూర్వోదయ' పథకం నిధులు ఇందుకు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు ఈ ఏడాది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, ఇది బయోసైన్స్‌లో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ, కేంద్ర బడ్జెట్ అందించిన అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు

మొదటి పేజి తరువాయి

మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో మరింత ఊతమిచ్చాం. లోకల్ నుంచి గ్లోబల్ స్థాయికి భారత్ ఎదిగింది. యువశక్తిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉంది. యువతకు గేమింగ్, టూరిజం, క్రీడా సౌకర్యాలు కల్పించాం. వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతానికి బడ్జెట్ తోడ్పాటును అందిస్తుంది. సంస్కరణలకు బడ్జెట్ నూతన ఉత్తేజాన్ని ఇస్తుంది. భారత్‌ను డేటా సెంటర్‌గా మార్చేందుకు ట్యాక్స్ హాలిడే ఉపయోగపడుతుంది. ఇది భారత్‌ను డేటా సెంటర్ హబ్‌గా మారుస్తుంది. ఉద్యోగాల కల్పనకు కేంద్ర బడ్జెట్ మరింత దోహదం చేస్తుంది.“

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య సమతూకం పాటించారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కొనియాడారు. ప్రభుత్వ సంస్కరణల అజెండాను రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించిన ప్రధాని మోదీ, ఆ ఎక్స్‌ప్రెస్‌కు బడ్జెట్ కొత్త శక్తిని అందించిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తాయని చెప్పారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ ప్రశంసించారు. 'మౌలిక సదుపాయలను బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ లో అనేక చర్యలు తీసుకున్నాం. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, దేశవ్యాప్తంగా జలమార్గాల విస్తరణ, హై-స్పీడ్ రైలు కారిడార్, టైర్-2, టైర్-3 నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, నగరాలకు బలమైన ఆర్థిక పునాదిని అందించేందుకు మున్సిపల్ బాండ్లకు ప్రోత్సాహం. ఈ చర్యలన్నీ వికసిత భారత్ వేగాన్ని మరింత పెంచుతాయి. ఈ బడ్జెట్ 2047 వికసిత్ భారత్‌కు బలమైన ఆధారం. భారత్ ఏ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై సవారీ చేస్తుందో దానికి ఈ బడ్జెట్‌తో కొత్త శక్తి, వేగం లభించనున్నాయి. చారిత్రక సంస్కరణలు ఆంక్షాలతో నిండిన దేశీయ సాహసిక్, నైపుణ్యం కలిగిన యువతకు ఆకాశమే హద్దుగా అవకాశాలు కల్పిస్తాయి. ఏ దేశానికైనా గొప్ప బలం వారి పౌరులే. ఈ మధ్య కాలంలో మా పౌరుల సామర్థ్యాలను పెంచేందుకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాం. అంతర్జాతీయంగా భారత్ పాత్రను ఈ బడ్జెట్ బలోపేతం చేస్తుంది. కేంద్ర బడ్జెట్ నారీశక్తిని ప్రతిబింబిస్తుంది. బడ్జెట్‌లో ఈశాన్య ప్రాంతాల పర్యాటకంపై దృష్టి పెట్టాం.“



నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ముఖ్యంగా డెయిరీ రంగం, ఫిషరీస్ కు అధిక ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. వీటితో పాటు కొబ్బరి, ఎర్రచందనం రైతుల కోసం అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంకా ఈ బడ్జెట్‌లో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యంగా ఈశాన్య ప్రాంతాల పర్యాటకంపై దృష్టి పెట్టామని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, వ్యక్తిగత దూషణలకు దిగినా చివరికి గెలిచేది సత్యమే అని సీఎం చంద్రబాబు నిరూపించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఆయన నాయకత్వంలో మేమంతా ముందడుగు వేస్తాం' అని చెప్పారు.

## *బడ్జెట్ లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం- సేవారంగం విస్తరణతోనే వికసిత్ భారత్ సాధ్యం*

మొదటి పేజి తరువాయి

అవి నిరంతరం కొనసాగుతాయి. ఉత్పాదకత పెరగాలి, ఉపాధి అవకాశాలు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది“ అని ఆమె చెప్పారు. 21వ శతాబ్దం పూర్తిగా టెక్నాలజీ ఆధారితమైందని, ఆ టెక్నాలజీ ప్రయోజనాలు సామాన్యుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ప్రతి నగరానికి ఏటా సుమారు రూ.1,000 కోట్ల మద్దతు

నగరాల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు నగరాలే ఇంజిన్లను, ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాలు, ఆలయ పట్టణాల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో సిటీ ఎకనామిక్ రీజియన్స్ ఆధారంగా నగరాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. ప్రతి ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్ల కేటాయింపు చేయనున్నట్లు వెల్లడించారు. “ప్రతి నగరానికి సంవత్సరానికి సుమారు రూ.1,000 కోట్ల మద్దతు అందిస్తాం. రెండో, మూడో శ్రేణి నగరాలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది“ అని వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలపై కూడా ప్రభుత్వం భారీ దృష్టి సారించింది. సెమీకండక్టర్ మిషన్ ద్వారా దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెంపు, సాంకేతిక స్వావలంబన సాధన లక్ష్యమని చెప్పారు. ఎలక్ట్రానిక్ కంపోనెంట్ తయారీ కోసం రూ.40,000 కోట్ల



ప్రత్యేక పథకం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా దిగుమతులపై ఆధారపడకుండానే దేశీయ తయారీ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్) అవసరాలను దేశంలోనే తీర్చుకునేందుకు ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కారిడార్లు అభివృద్ధి చేస్తామని చెప్పారు. “ఈ ఖనిజాల అన్వేషణ, ప్రాసెసింగ్ ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గిస్తాం. మ్యాగ్నెట్లు, ఇతర కీలక పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం“ అని వివరించారు.

### సేవారంగ విస్తరణే దేశాభివృద్ధికి కీలకం

పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశామని మంత్రి స్పష్టం చేశారు. బయోఫార్మా రంగంలో పరిశోధనలకు ఊతమిస్తూ, ఆరోగ్య రంగంలో కొత్త అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా 21 జలమార్గాల అభివృద్ధి చేపట్టడంతో పాటు, ఆధునిక అగ్నిమాపక పరికరాలు, దేశీయ తయారీ టన్నెల్ బోరింగ్ యంత్రాలకు మద్దతు ఇస్తామని తెలిపారు. దిగుమతులకు తోడ్పడేలా మూడు కొత్త కెమికల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎంఈలకు రూ.10,000 కోట్ల ప్రత్యేక నిధి కేటాయించి చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక బలాన్నిస్తామని చెప్పారు. ఖాదీ, చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం, యువతకు నైపుణ్య శిక్షణ, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. సేవారంగ విస్తరణే దేశాభివృద్ధికి కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. బడ్జెట్ అంచనాల ప్రకారం 2026-27లో నాన్-డెబ్ రిసీట్స్ రూ.36.5 లక్షల కోట్లు, మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా ఉండనుంది. కేంద్రానికి నికర పన్ను ఆదాయం రూ.28.7 లక్షల కోట్లు అంచనా వేశారు. స్థూల మార్కెట్ అప్పులు రూ.17.2 లక్షల కోట్లు, నికర అప్పులు రూ.11.7 లక్షల కోట్లు ఉంటాయని తెలిపారు. ఆర్థిక లోటు జీడీపీలో 4.3 శాతంగా ఉండనుందని అంచనా వేయగా, అప్పు- జీడీపీ నిష్పత్తి 55.6 శాతానికి తగ్గుతుందని పేర్కొన్నారు. మొత్తంగా బడ్జెట్ టెక్నాలజీ, స్వదేశీ తయారీ, నగరాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి సృష్టి వంటి అంశాలకు సమగ్ర ప్రాధాన్యం ఇచ్చిందని, దీని ద్వారా దేశం వికసిత్ భారత్ దిశగా వేగంగా ముందుకెళ్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్- 22శాతం పెరిగిన డిఫెన్స్ బడ్జెట్

మొదటి పేజి తరువాయి

రూ.2,19,306 కోట్లుగా నిర్మలా సీతారామన్ నిర్ణయించారు. రెవెన్యూ వ్యయాన్ని రూ.5,53,668 కోట్లుగా ఉంచారు. ఇందులో రక్షణ రంగానికి చెందిన ఉద్యోగుల పింఛన్ల కోసం రూ.1,71,338 కోట్లు కేటాయించారు. మూలధన వ్యయం కింద విమానాలు, ఏరో ఇంజిన్ల కోసం రూ.63,733 కోట్లు, నౌకాదళం కోసం రూ.25,023 కోట్లు కేటాయించారు. శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, భాగాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. రక్షణ రంగంలోని విమానాల విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. నిర్మలమ్మ తీసుకున్న ఈ రెండు నిర్ణయాలు డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమకు మరింత ఊతమిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా రక్షణ దళాల ఆధునికీకరణకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. 21.84 శాతం కేటాయింపులను పెంచారు. గతేడాది కేవలం 1.8లక్షల కోట్లనే కేటాయించగా, ఈసారి దానిని రూ. 2.19 లక్షల కోట్లకు పెంచారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై నిత్యం పోరాడే రాష్ట్రీయ రైఫిల్స్‌కు కూడా నిధులను కేటాయించారు. గత మూడేళ్లతో పోలిస్తే అత్యధికంగా రూ.255 కోట్లు ఇచ్చారు. గతేడాది రూ.222 కోట్లు మాత్రమే కేటాయించారు. రక్షణ రంగంలో రహస్యమైనవిగా భావించే స్పెషల్ ప్రాజెక్టులకు కూడా రూ.1989.12 కోట్లను ఇచ్చారు.

భారీగా కేటాయింపులు

ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నేవీ, ఎయిర్‌ఫోర్స్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, స్వదేశీ ఆయుధాల తయారీని వేగవంతం చేయడానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రక్షణ రంగానికి భారీగా బడ్జెట్‌ను కేటాయించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరం కన్నా రూ.లక్ష కోట్లకు పైగా అదనపు మొత్తాన్ని రక్షణ రంగానికి ఇచ్చింది. అంటే గతేడాది కన్నా ఈ ఏడాది రక్షణ రంగానికి 15 శాతం నిధులను అదనంగా కేటాయించింది.

### గతేడాదితో పోలిస్తే

2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్లు కేటాయించింది. మూలధన వ్యయాన్ని రూ.1,80,000 కోట్లుగా నిర్ణయించింది. సవరించిన అంచనాల దశలో అది రూ.1,86,454 కోట్లకు పెరిగింది. అయితే ఈ ఏడాది రక్షణ బడ్జెట్‌ను ఏకంగా రూ.7.84 లక్షల కోట్లుకు పెంచింది. దేశ త్రివిధ దళాలను ప్రపంచంలోనే అత్యంత ఆధునికంగా, స్వదేశీ ఆయుధాలతో సన్నద్ధం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ ఏడాది బడ్జెట్‌లో సైనిక ఆధునీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లను కేటాయించారు. కాగా, గతేడాది రఫేల్ యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, మానవరహిత వైమానిక వాహనాల కోసం రక్షణ శాఖ ఒప్పందాలు చేసుకుంది. ఈ క్రమంలో తాజా బడ్డెట్ కేటాయింపులు రక్షణ శాఖకు మరింత ఊతమివ్వనున్నాయి.

రక్షణ మంత్రి ఏమన్నారంటే?

మరోవైపు, బడ్జెట్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. భద్రత, అభివృద్ధి, ఆత్మనిర్భర్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఈ బడ్జెట్‌ను సిద్ధం చేశారని తెలిపారు. బడ్జెట్‌లో అత్యంత ముఖ్యమైన అంశం మూడు సాయుధ దళాల ఆధునీకరణ అని వెల్లడించారు. “రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించినందుకు భారత ప్రధాని మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మక విజయం తర్వాత వచ్చిన ఈ బడ్జెట్, దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలనే మా సంకల్పాన్ని మరింత బలోపేతం చేసింది. సాయుధ దళాల మొత్తం మూలధన వ్యయం కోసం రూ. 2.19 లక్షల కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇచ్చాం. ఈ బడ్జెట్ భద్రత, అభివృద్ధి, స్వావలంబన మధ్య సమతుల్యతను బలపరుస్తుంది“ అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు, త్రివిద దళాలకు కేటాయించిన నిధులపై రక్షణ శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేటాయింపులు త్రివిధ దళాలను ఆధునీకరించడానికి, బలోపేతం చేయడానికి దేశ నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయని థేల్స్ ఇండియా కార్యకలాపాల ఉపాధ్యక్షుడు అంకుర్ కనగ్లేకర్ అన్నారు. అలాగే శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, భాగాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించడం, రక్షణ రంగంలోని విమానాల విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని రద్దు చేయడం వంటి నిర్ణయాలు డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమకు ఊతమిస్తాయన్నారు.

## దేశ సంక్షోభంపై మోదీ సర్కార్ గుడ్డిగా వ్యవహరిస్తోంది'- కేంద్ర బడ్జెట్ పై రాహుల్ గాంధీ విమర్శలు

ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. “ఇదొక గుడ్డి బడ్జెట్. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ సంక్షోభాలు దీనికి కనిపించడం లేదు“ అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వానికి ఆలోచనలు అడుగంటాయని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లకు ఇందులో ఒక్కటంటే ఒక్క పరిష్కారం కూడా లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు.

రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా బడ్జెట్ పై స్పందించారు. దేశంలోని దయనీయ పరిస్థితులను వివరిస్తూ ఆరు కీలక అంశాలను ప్రస్తావించారు. “దేశంలోని యువతకు ఉద్యోగాలు లేవు, తయారీ రంగం కుప్పకూలుతోంది. పెట్టుబడిదారులు భయపడి తమ నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. సామాన్యుడి ఇంట్లో పొదుపు ఆవిరైపోతోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న తీవ్ర ఆవేదనలో ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా రాబోయే ఆర్థిక ముప్పులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. దేశం తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, బడ్జెట్ ద్వారా దాన్ని సరిదిద్దాలి. కానీ ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. వాస్తవాలను చూడటానికి ఇష్టపడటం లేదు. సంక్షోభంలో ఉన్న ప్రజలను ఆదుకునే చర్యలు ఇందులో శూన్యం“ అని రాహుల్ విమర్శించారు.

ఐడియాలు అయిపోయాయి: ఖర్గే

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా మోదీ ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూనే, లోతైన విశ్లేషణ చేశారు. “మోదీ ప్రభుత్వానికి కొత్త ఆలోచనలు రావడం లేదు. 'మిషన్ మోడ్' అని గొప్పలు చెప్పుకునే వారు ఇప్పుడు 'ఛాలెంజ్ రూట్' లోకి వెళ్లిపోయారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కడా ఆగడం లేదు. రాజకీయ చిత్తశుద్ధి లేదు. కనీసం విధానపరమైన లోపాలను దాచుకోవడానికి కొత్త స్లోగన్లు కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం విడ్డూరం“ అని అన్నారు. దేశంలో పెరిగిపోతున్న అసమానతలపై ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. “దేశంలో అసమానతలు బ్రిటిష్ పరిపాలన కాలం నాటి కంటే దారుణంగా పెరిగిపోయాయి. అయినా సరే ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు, పేదలకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. వారి గురించి కనీసం ప్రస్తావన కూడా లేదు“ అని అన్నారు.

తయారీ రంగం డీలా, మేక్ ఇన్ ఇండియా ఏది?

ఆర్థిక వ్యవస్థ ఇంజిన్‌గా భావించే తయారీ రంగంపై ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. “తయారీ రంగం పునరుద్ధరణకు

# సంపాదకీయం

## చేసింది మహాపచారం!

ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిప్పుతో చెలగాటం ఆడుతున్నారా? తమ రాజకీయ ప్రత్యర్థులను సెంటిమెంటుతో కూడిన అంశాలపై టచ్ చేస్తూ తుచ్ఛమైన రాజకీయ ప్రయోజనాల కోసం ధర్మానికి, న్యాయానికి ప్రతీకలమని చెప్పుకొంటున్న మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డిలపై నిందలు వేస్తున్నారా? నీతి నిజాయతీలకు తాము నిలువెత్తు నిదర్శనమని భావించుకునే ఈ ఇరువురితో పెట్టుకొని సమస్యలు కొనితెచ్చుకుంటున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానం అంత ఈజీగా లభించదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య ముదురుతున్న జగడం విషయానికి వద్దాం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కేసీఆర్‌ను విచారణకు పిలవడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని భారత రాష్ట్ర సమితి నాయకులు మండిపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఏమి చేసినా అది లోక కల్యాణం కోసమేనని బీఆర్ఎస్ నాయకులు బలంగా నమ్మారు. ప్రజలను నమ్మింపజూశారు. ఎందుకంటే కేసీఆర్, జగన్‌రెడ్డిల రాజకీయ ఎత్తుగడలు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఉంటాయి. తమ సమస్యలను ప్రజల సమస్యలుగా చిత్రీకరిస్తారు. శిఖర సమానులుగా తాము భావించే కేసీఆర్‌కు విచారణల పేరిట నోటీసులు ఇచ్చే సాహసాన్ని అంగుష్ఠ మాత్రుడైన రేవంత్‌రెడ్డి చేయడం ఏమిటి? అని వారు ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటే కేసీఆర్ అనే వాస్తవాన్ని విస్మరించి ఆయననే విచారిస్తారా? ఎంత ధైర్యం అంటూ మండిపడుతున్నారు. ఆత్మగౌరవం కేసీఆర్ అండ్ కోకు మాత్రమే ఉంటుందా? తెలంగాణ కోసం గతంలో కొట్లాడిన వారికి ఉండదా? అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులపై విచారణ చేయకూడదా? కేసీఆర్ అండ్ కోకు కష్టం నష్టం జరిగితే తెలంగాణ సమాజం మొత్తానికి కష్టం వచ్చినట్టేనా? ఇదెక్కడి వింత వాదన అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్‌ను విచారణకు పిలవడం ఇదే మొదటిసారి కాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతంలో ఆయనను విచారణకు పిలిచింది. అప్పుడు తెలంగాణ సమాజం ఉలిక్కిపడలేదు. కేసీఆర్‌కు సంఘీభావంగా రోడ్డు మీదకు రాలేదు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ఈ కష్టం ఏమిటని ఆత్మ బలిదానాలకు సిద్ధపడలేదు. ఆ తర్వాత జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. దీంతో తెలంగాణ సెంటిమెంటును మళ్లీ రగిలించాల్సిన అవసరాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తించారు. ఏ చిన్న అవకాశం లభించినా ఆ దిశగా ఎత్తులు వేశారు. ఇప్పుడు టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావలసిందిగా కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావును ఇదే కేసు విషయమై ఇదివరకే విచారించారు. ఇప్పుడు కేసీఆర్ వంతు వచ్చింది. ఇప్పుడు కూడా తెలంగాణ సెంటిమెంటును రగిలించకపోతే మునిగిపోతామని భావిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేననే పల్లవిని అందుకున్నారు. కేసీఆర్ అంటే ఏమనుకుంటున్నారు? శిఖర సమానుడైన ఆయనను విచారణకు పిలవడం ఏమిటి? అని బీఆర్ఎస్ నాయకులు విమర్శలు సంధిస్తున్నారు. అయితే చట్టానికి ఎవరూ అతీతులు కారనుకోండి! అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ అండ్ కో కూడా ఈ మాటలు వాడేవారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టెలిఫోన్ ట్యాపింగ్ జరిగిందా? లేదా? అంటే జరిగిందన్న విషయం బహిరంగ రహస్యం. కర్ణాటకలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతోందని తప్పుబడుతూ కేసీఆర్ సొంత పత్రికలో శుక్రవారంనాడు ఒక కథనాన్ని ప్రచురించారు. ఫోన్ ట్యాపింగ్ కేసీఆర్ హయాంలో జరిగినంత మాత్రాన అందుకు కేసీఆర్ ఎలా బాధ్యుడవుతారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. నిజమే, ఫలానా వారి ఫోన్లు ట్యాప్ చేయాలని ఏ ముఖ్యమంత్రి కూడా ఫైలుపై రాసి సంతకం చేయరు. ఫలానా వారి ఫోన్లు దొంగచాటుగా వినండి అని మౌఖికంగా మాత్రమే చెబుతారు. ఇప్పుడు సిట్ విచారణలో కూడా కేసీఆర్ దోషి అని తేల్చడం సులువు కాదు. కేసీఆర్‌తో పాటు అప్పుడు చక్రం తిప్పినవారు తాము కోరుకున్న ఫోన్ నంబర్లను ఊరూ పేరూ రాయకుండా నక్సలైట్లతో ముడిపెట్టి సంబంధిత కమిటీల నుంచి ఆమోదం పొందారు. ఈ కారణంగా ఫోన్ ట్యాపింగ్‌తో నాకేమి సంబంధం అని కేసీఆర్ అండ్ కో హూంకరిస్తున్నారు. ఈ కేసులో కేసీఆర్‌ను నేరుగా ఇరికించడం దాదాపు అసాధ్యం. ఈ ధీమాతోనే కేసీఆర్‌నే విచారణకు పిలుస్తారా అని బీఆర్ఎస్ నాయకులు హూంకరిస్తున్నారు. పనిలో పనిగా ఆత్మగౌరవం నినాదం అందుకున్నారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా తట్టుకుంటారు గానీ ఆత్మగౌరవం దెబ్బతింటే తిరగబడతారు. ఈ కారణంగానే నిజాం పాలనలో రజాకార్లను ప్రతిఘటించారు. ఆ తర్వాత దొరల అహంకారాన్ని తట్టుకోలేక తుపాకులు చేతబట్టి నక్సలైట్ ఉద్యమాల్లో పాల్గొన్నారు. నాటి దొరల వారసుడైన కేసీఆర్‌కు ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మొదటిసారిగా కష్టం వచ్చింది. ఆయన ఆత్మగౌరవం దెబ్బతింటోందని గగ్గోలు పెడుతున్నారు. అయితే ఇప్పుడు యాగీ చేస్తున్నవారంతా కేసీఆర్ పాలనలో ఎంతో మంది ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన విషయాన్ని మరచిపోతున్నారు. ముఖ్యమంత్రిని కలవడానికి నాడు ప్రగతిభవన్‌కు వచ్చిన గద్దర్‌ను లోపలికి అనుమతించకుండా ఎండలో నిలబెట్టడం ఆయన ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదా? తెలంగాణ కోసం ఆయన గజ్జెకట్టి గళం విప్పలేదా?

# లక్ష్యం సమ్మిళిత అభివృద్ధి!




'వికసిత్ భారత్-2047' కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. దేశంతోపాటు తామూ అభివృద్ధి చెందాలనేది సామాన్యుల తాపత్రయం. ఒకనాడు కూడు, గూడు కోసం పోరాటం. ఇప్పుడు నాణ్యమైన జీవనం కోసం ఆరాటం. ఏటా ఒక మెట్టయినా పైకెదగాలన్న ఆశలకు ప్రభుత్వం అండగా నిలవాలనేది సాధారణ జనం కోరిక. ఈ ప్రజాకాంక్షలకు నేటి బడ్జెట్‌లో ఎంతవరకు చోటు దక్కనుంది మన దేశంలో బడ్జెట్ అనగానే పన్ను రాయితీలు, ఉపశమనాల కోసం ప్రజలు ఎదురు చూస్తారు. ప్రభుత్వాలు మాత్రం ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల ఆధారంగా గణాంకాలను సర్దుబాటు చేస్తుంటాయి. ప్రజలు, పాలకులు ఇలాంటి సంప్రదాయ ఆలోచనల పరిధిని మించి ఆలోచించలేక పోతుండటంతో సంస్కరణలు పెద్దగా కనిపించడం లేదు. ఎన్నికల సంవత్సరాల్లో మినహాయించి మిగతా సమయాల్లో బడ్జెట్లన్నీ సాదాసీదాగానే సాగిపోతున్నాయి. అందుకే ఆర్థిక సంస్కరణలు మొదలైన కాలం నుంచి జీడీపీలో బడ్జెట్ పరిమాణం సగటున 20 శాతానికి మించలేదు. గణాంకాలు ఎంత ఘనంగా ఉంటున్నప్పటికీ, ఆర్థిక సంస్కరణల తరవాత వృద్ధిరేటు 6-7 శాతం మధ్యనే కొట్టుమిట్టాడుతోంది. ఈ వృద్ధిరేటు అభివృద్ధి చెందిన దేశాలకంటే ఎక్కువగా కనిపించినా, తమ జీవితాల్లో పెద్దగా మార్పులు రావట్లేదన్న భావన సగటు ప్రజానీకంలో నెలకొంది. దేశంలో ద్రవ్యోల్బణం అత్యల్ప స్థాయిలో ఉన్నట్లు యంత్రాంగం చెబుతోంది. మరోవైపు, భారతీయుల జీవితంలో ప్రధాన భాగమైన బంగారం, వెండి ధరలు అనూహ్యంగా ఉండటం ఆందోళనకరం.

### దూరదృష్టితో విధానాలు

కుటుంబాల పొదుపు తగ్గుతుండగా, అప్పులు పెరుగుతుండటం ప్రజల ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతోంది. అందుకే నాణ్యమైన జీవనం కోసం వేతన జీవులు మరిన్ని పన్ను మినహాయింపులను, సరళీకృత శ్లాబ్‌లను, టీడీఎస్ హేతుబద్ధీకరణను కోరుకుంటున్నారు. మరిన్ని ఉద్యోగాల కల్పన కోసం మౌలిక వసతులకు ఊతం, మూలధన వ్యయం పెంపు, పరిశ్రమలకు, ఎంఎస్ఎంఈలకు మద్దతు, నైపుణ్యాభివృద్ధి చేపట్టాలని యువత ఆశిస్తోంది. పీఎంకిసాన్ సాయం పెంపు, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధతను రైతులు కోరుకుంటున్నారు. గత పదేళ్లలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు సామాన్యుడి జీవనశైలి స్థిరత్వానికి దోహదం చేశాయి. కానీ, జీవితాల్లో గుణాత్మక మార్పులైతే రాలేదనే అభిప్రాయం ఉంది. అమెరికా, చైనా, జర్మనీల తరవాత భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. కానీ, ఆ దేశాల స్థాయిలో జీవన ప్రమాణాలు కరవవుతున్నాయి. ఆర్థిక పరిమాణంలో మనకంటే ఒకమెట్టు పైనున్న చైనా, జర్మనీలు ప్రపంచానికి రుణాలు ఇచ్చే స్థితిలో ఉన్నాయి. మనమింకా అప్పులు తీసుకునే స్థితిలోనే ఉన్నాం. డాలరుతో పోలిస్తే రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. తయారీ రంగానికి ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా, దేశీయ అవసరాలకు తగినట్లుగా వస్తూత్పత్తి, ఉద్యోగ కల్పన జరగడం లేదు. ఉద్యోగాల్లో తయారీ, సేవల రంగం వాటా తగ్గిపోతోంది. ఇదే సమయంలో వ్యవసాయ రంగంపై ఆధార పడేవారి సంఖ్య పెరుగుతోంది. ఈ గణాంకాలు కొంత తిరోగమన పరిస్థితులను సూచిస్తున్నాయనేది ఆర్థిక వేత్తల అభిప్రాయం. ఇలాంటి పరిస్థితులను సరిదిద్దేందుకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది జనగణన పూర్తిచేసి కొత్త గణాంకాలు వెల్లడించనుండటంతో ముమ్ముందు జనాభా సరళి ఎలా ఉండనుందనేది తెలుస్తుంది. ఇప్పటిదాకా అమలు చేస్తూ వచ్చిన కుటుంబ నియంత్రణ విధానంతో జనాభాలో చెప్పుకోదగిన మార్పులు కనిపిస్తున్నాయి. వయసులవారీ జనాభా, పరిమాణంలో చాలా మార్పులు వచ్చాయి. ఒకవైపు సంతాన సాఫల్యత, సగటు వయసు తగ్గుతోంది. మరోవైపు సగటు ఆయుర్దాయం పెరుగుతోంది. ఈ జనాభా పరమైన పరిణామాలతో కొన్ని రాష్ట్రాలకు కొత్త అవకాశాల ద్వారాలు తెరుచుకుంటున్నాయి. మరికొన్ని రాష్ట్రాలకు అవకాశాలు తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. దీర్ఘకాలంలో ప్రభావం చూపించే ఇలాంటి మార్పులను ముందుగానే గ్రహించి, తదనుగుణమైన దూరదృష్టితో కూడిన విధానాలకు నేటి పద్దులో శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.

### ఆర్థిక సంఘం సిఫార్సులు ఎలా ఉండొచ్చు?

ఏప్రిల్ ఒకటి నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి రానున్నాయి. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఇది మూడో ఆర్థిక సంఘం. 14వ ఆర్థిక సంఘం కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 42శాతం వాటాను పంపిణీ చేయాలని సిఫార్సు చేసింది. 15వ ఆర్థిక సంఘం కూడా దాన్ని దాదాపుగా కొనసాగించింది. దీంతో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక పొరపొచ్చాలు లేని పరిస్థితులు కొనసాగాయి. ఇప్పుడు 16వ ఆర్థిక సంఘం ఎలాంటి సిఫార్సులు చేస్తుందోనన్న ఆసక్తి కనిపిస్తోంది. ఈ సిఫార్సుల్లో ఒకశాతం అటూఇటైనా రాష్ట్ర ప్రభుత్వాల స్థితిగతులు తీవ్ర ఇక్కట్లకు లోనయ్యే ప్రమాదం ఉంటుంది. జనాభాతోపాటు, విభిన్న సామాజిక, ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక సంఘాలు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో వెయిటేజీ ఇచ్చి కేంద్ర వనరుల పంపిణీకి సిఫార్సు చేస్తుంటాయి. 16వ ఆర్థిక సంఘం వాటాలను తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా మరింత నష్టపోయే ముప్పు ఉంటుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన వీబీ-జీరాంజీ చట్టం అమలు కోసం అయ్యే ఖర్చులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా 60:40గా మారింది. దీనివల్ల రాష్ట్రాలు ఏటా రూ.50వేల కోట్లమేర అదనపు ఆర్థిక భారం భరించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి వేళ ఆర్థికసంఘం సిఫార్సుల్లో ఏమాత్రం తేడాలు వచ్చినా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు మరింత క్షీణించే ప్రమాదం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్‌లో రాష్ట్రాలకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించాలి. క్షేత్రస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జోడెద్దులుగా నడిపించే ప్రణాళికలకు పెద్దపీట వేయాలిఇా

# వెండి ధర ఎందుకు పెరుగుతోంది?

కొన్ని రోజుల క్రితం వరకు 10 గ్రాముల బంగారం ధరకు అటు ఇటు సమానంగా కిలో వెండి ధరలు ఉండేవి. అందుకే మనం ఎక్కువగా వెండిని పట్టించుకునేవాళ్లం కాదు. "ఎప్పుడైనా కొనచ్చులే" అనే ధీమాతో దీని విలువను తక్కువగా చూసే వాళ్లం. తనను తక్కువగా చూసిన వాళ్ల తిక్క కుదుర్చాలని డిసైడ్ అయిందనుకుంటా.. లక్షన్నర నుంచి జెట్ స్పీడ్‌లో రూ.4 లక్షలకు (కిలో వెండి) చేరి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. రోజుల క్రితం వరకు 10 గ్రాముల బంగారం ధరకు అటు ఇటు సమానంగా కిలో వెండి ధరలు ఉండేవి. అందుకే మనం ఎక్కువగా వెండిని పట్టించుకునేవాళ్లం కాదు. "ఎప్పుడైనా కొనచ్చులే" అనే ధీమాతో దీని విలువను తక్కువగా చూసే వాళ్లం. తనను తక్కువగా చూసిన వాళ్ల తిక్క కుదుర్చాలని డిసైడ్ అయిందనుకుంటా.. లక్షన్నర నుంచి జెట్ స్పీడ్‌లో రూ.4 లక్షలకు (కిలో వెండి) చేరి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇంతటితో అయిపోలేదు.. అసలు నేను తగ్గేదేలే, మీకు అందేదేలే అంటూ పెరుగుతూ పోతూనే ఉంది..

### విస్తరణతో.. రెవెన్యూ చట్టాలపై ప్రభావం

ఇంతకీ వెండి కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఇంత భారీగా పెరగటానికి కారణాలేమై ఉంటాయి? ఏముంది దీనికి కూడా ఆ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే కారణం అనుకుంటున్నారా? అలాగే పెరుగుట విరుగుట కొరకే అన్నట్లుగా.. ట్రంప్ దిగిపోతే పెరిగిన ఈ ధరలు డమాల్‌మని పడిపోతాయని కలలు కంటున్నారా అయితే ఇది మీకోసమే..

### నల్లమల అడవిలో దాహార్తి

### పారిశ్రామిక రంగాల్లో వాడకంతో..

కరోనా వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత ఏ రోగం వచ్చినా కరోనా వ్యాక్సిన్ వల్లే అన్నట్లుగా ప్రపంచంలో జరిగే ప్రతి చిన్న సమస్యకు డొనాల్డ్ ట్రంప్‌కు ఆపాదించటం మనకు అలవాటైపోయింది. కానీ నిజానికి వెండి ధరలు పెరగటానికి పలు ఆర్థిక, పారిశ్రామిక, గ్లోబల్ కారణాలు ఉన్నాయి. ఒకప్పుడు వెండిని ఎక్కువగా ఆభరణాలకు, దేవుళ్ల విగ్రహాలకు, గృహ అలంకరణాలకు, వంట పాత్రలుగా మాత్రమే వాడేవారు.. అంతకు మించి వేరే రంగంలో వెండికి అంత ప్రాధాన్యం ఉండకపోయేది. అయితే, ఇటీవల కాలంలో వెండిని పారి శ్రామిక రంగంలో విపరీతంగా వినియోగిస్తున్నారు. సౌర ప్యానెల్స్, మొబైళ్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, వైద్య పరికరాలు.. ఇలా తదితర వస్తువుల తయారీల్లో వెండిని బాగా వాడుతున్నారు. అందుకే డిమాండ్ పెరిగి ధరలు కూడా పెరుగుతున్నాయి.

వైరల్ పిచ్చితో విలువల పతనం..

వెండి వాడకం ఎప్పటినుంచో ఉన్నా..




వెండిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించడం 20వ శతాబ్దంలో ప్రారంభమైంది. 21వ శతాబ్దంలో మరింత పెరిగింది. 1930-50 మధ్య ఎలక్ట్రిసిటీ, టెలికమ్యూనికేషన్ కోసం, 1950-80 మధ్య ఎలక్ట్రానిక్స్, ఫోటోగ్రఫీ, రక్షణ రంగాలలో వాడారు. 2000 తర్వాత కంప్యూటర్లు, మొబైళ్లలో విస్తృతంగా ఉపయోగించారు.. ఇక 2010 తర్వాత సౌర ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, 5+ టెక్నాలజీ వలన డిమాండ్ ఎక్కువైంది. పారిశ్రామిక రంగాల్లో వెండికి ఇంత డిమాండ్ ఉండటానికి కారణం.. వెండి తక్కువ ధర, మంచి కండక్టివిటీ, తక్కువ ఆక్సిడేషన్, బ్యాక్టీరియా-వైరస్ నివారణ లక్షణాలతో ఉపయోగపడుతోంది. వేడిని వేగంగా పంపుతుంది. చాలా తక్కువ పరిమాణంలోనే మంచి ఫలితం ఇస్తుంది. పైగా వెండిని నాణ్యత తగ్గకుండా రీసైకిల్ చేసి మళ్లీ ఉపయోగిం చవచ్చు. ఈ కారణాల వల్ల వెండి ధరలు పెరిగాయి.

### ఫార్మా ఒక చెడు మాత్ర

### అంతర్జాతీయ అనిశ్చితి..

ఇక అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడడం, ద్రవ్యోల్బణం పెరగడం, షేర్ మార్కెట్ పడిపోవటం, ప్రపంచ ఆర్థిక, రాజకీయ అస్థిరతలు వంటి కారణాలు ఇన్వెస్టర్లను 'సేఫ్ హేవెన్ (ఆర్థిక భద్రత)' బంగారం, వెండి వంటి విలువైన లోహాల్లో పెట్టుబడి పెడతారు. ఈ కారణంగా డిమాండ్ పెరిగి బంగారం వెండి ధరలు అమాంతం పెరుగుతాయి. మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. దేశాలు డాలర్ బదులు బంగారం, వెండి రూపంలో ట్రాన్సాక్షన్ చేసే యోచనలో ఉన్నాయి. దీంతో ప్రభుత్వాలు, పెద్ద పెట్టుబడి దారులు వెండి నిల్వలను పెంచుకుంటున్నారు. ఈ కారణాల వల్ల కూడా ధరలు అధికంగా పెరుగుతున్నాయి.

### గనుల తగ్గుదల..

ఇక సరఫరా పరిమితులు కూడా వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయి. ఎందుకంటే.. వెండి నేరుగా గనుల ద్వారా లభించడం కష్టం. దీనిని జింక్, కాపర్ వంటి ఇతర లోహాల తవ్వకాల్లో ఉప ఉత్పత్తిగా వెలికి తీస్తారు. అయితే కొన్నాళ్లుగా పెద్ద గనుల తవ్వకాల ఉత్పత్తి తగ్గు తుండటం, కొత్త ప్రాజెక్టుల ఆలస్యం వంటి కారణాల వల్ల వెండి ఉత్పత్తి తగ్గుతోంది. సప్లై కన్నా డిమాండ్ ఎక్కువ అవ్వటంతో సాధారణ పెట్టుబడిదారులు మాత్రమే కాదు, ప్రభుత్వాలు, పెద్ద సంస్థలు కూడా వెండి నిల్వలను పెంచుకో వడానికి ప్రయత్నిస్తున్నాయి.

### సురక్షిత పెట్టుబడి..

భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర పవర్, ఇతర పరి శ్రమల్లో సబ్‌స్టిట్యూట్ వస్తే వెండి డిమాండ్ కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే, కొత్త గనుల తవ్వకాలు పెరగడం వల్ల సరఫరా పెరిగి ధరలు కొంత తగ్గవచ్చు.. అయితే, ఇది పూర్తి క్షీణతగా చెప్పలేం. అందుకు అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం వెండి మీద పెట్టుబడి పెట్టడం, సేఫ్ పెట్టుబడిగా చూడవచ్చు..

# మూర్ఖత్వం వర్సెస్ మేధస్సు

దేశంలో 2023-24లో జరిగిన ఎన్నికలు వివిధ రాష్ట్రాల్లో బీజేపీ, కేంద్రంలో ప్రధానిగా మోదీ స్థిరపడితే, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి గెలిచి చంద్రబాబునాయుడు రెండోసారి ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టారు. ఈ ఫలితాలను చూసి దేశంలో అంతా తీవ్రమైన ఆశ్చర్యానికి (షాక్) గురి అయ్యారు. ఎందుకంటే అవి పూర్తిగా ఊహించని ఫలితాలు, ఎందుకో విశ్లేషిద్దాం. 2014 నుంచి బీజేపీని నడుపుతూ సంపన్నవర్గాలను పెంచుతూ, మధ్యతరగతి, పేద ప్రజలను అనేక కష్టాలకు గురి చేసిన మోదీ మళ్లీ ఎలా గెలిచాడు? ప్రస్తుత గణాంకాల ప్రకారం భారత జనాభా అంచనా 148 కోట్లు. ఇందులో 19 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు సర్వేల అంచనా. మోదీ పదేండ్ల పాలనలో దేశంలో కుబేరులు పెరిగి ప్రపంచస్థాయి జాబితాలో స్థానాలు సంపాదించి ఇండియా షైనింగ్ అనే నినాదాన్ని నిజం చేస్తే, 19 కోట్లకు తోడు మరో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువకు జారిపోయారు. అంటే మొత్తం జనాభాలో 26.3 శాతం ప్రజలు! తాను గెలిస్తే విదేశాల్లోని నల్లధనం దేశంలోకి రప్పించి, ప్రతి మనిషికి 15 లక్షల రూపాయలు ఇస్తానని మొట్టమొదటి ప్రమాణం చేసిన మోదీ, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయా రాష్ట్రాలలో తను చెప్పిన ప్రమాణాల వరకు సామాన్య ప్రజల జీవితాలు క్రమంగా కష్టతరం చేశాడు. నోట్ల రద్దుతో నిరుద్యోగం పెరిగితే, ప్రజలను జీఎస్టీ నిలువు దోపిడీకి గురి చేస్తున్నది. అన్ని వర్గాలకు ఈ నష్టాలు వాటిల్లాయి. రైతు లు, ఉపాధ్యాయులు, మహిళలు, నిరుద్యోగులు, అందరూ ఆ కష్టనష్టాలు అనుభవిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థ నుంచి మొదలుకొని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, న్యాయవ్యవస్థ, రాష్ట్రాల హక్కులు, అన్నీ కేంద్రీకృతమయ్యాయి. మీడియా సంస్థలను నిర్వీర్యం చేసి, వాటిపై ఆధిపత్యం సాధిస్తూ, అబద్ధాలు ప్రచారం చేస్తూ మోదీ పాలన యథేచ్ఛగా సాగిపోతున్నది. ఆయన చర్యలు సామాన్యుల పాలనగా కాకుండా, కేవలం రెండు విషయాల్లో మాత్రమే నడుస్తున్నది. కేంద్ర, రాష్ట్రాల్లో విపక్షాలను, బలమైన నేతలను నాశనం చేయటం, ఆత్మీయులైన కార్పొరేట్ వ్యాపార వర్గాలకు దేశంలోని సంపదను దోచిపెట్టడం! వీటితో సమానంగా మోదీ సాధించిన విజయం.. దేశంలో వివిధ మతాల మధ్య ఆరిపోని విద్వేషాలు రగిలించటం. అరిషడ్వర్గాలైన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మత్సర్యాలన్ని మహాభారతంలో దుర్యోధనుడు చూపించినట్టు ఇప్పుడు మన దేశంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్నది. మరి ఇంత నష్టం జరుగుతున్నా మోదీ మళ్లీ మళ్లీ ఎలా గెలుస్తున్నాడు? ఇక ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చూస్తే ఈ లక్షణాలన్నీ ఉన్న మోదీకి తీసిపోని చంద్రబాబు పార్టీ టీడీపీ, ఎక్కువ గుర్తింపులేని బీజేపీ, ఒక అంతులేని అజ్ఞానం కలిగిన నాయకుడి పార్టీ జనసేన ఒకే కూటమిగా ఏర్పడి 2024లో ఎన్నికల్లో గెలిచారు. కేంద్రంలో మోదీకి చంద్రబాబు మద్దతు ఇవ్వడంతో ఇప్పుడు వారిద్దరి మధ్య క్విడ్‌ప్రోకో నడుస్తున్నది. సామ దాన భేద దండోపాయాలతో 29 గ్రామాలను గుంజుకున్న సస్యశ్యామల ప్రాంతం, ఇంద్రుడి అమరావతిని తలపించే రాజధాని కడుతానని ప్రమాణం చేసిన చంద్రుడు తన ఐదేండ్ల పాలన కాలంలో కనీసం శాసనసభా శాశ్వత భవనమైనా పూర్తి చేయలేదు. ఎన్నికల ప్రమాణాలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. మరి రెండోసారి గెలువని ఈ మోసకారిని ప్రజ లు మూడోటర్మ్‌లో ముఖ్యమంత్రిగా ఎలా ఎన్నుకున్నారు? అసలు ఎందుకు ఎన్నుకున్నారు ఇక తెలంగాణ రాష్ట్ర పరిస్థితి గురించి రాయాలంటే గోటీలు, పేగులు, తొండలు గుర్తుకువస్తాయే కానీ, ఇంకా ఏ విషయాలూ గురుకురా వు. 2014 నుంచి 2023 వరకు జరిగిన దానికి భిన్నంగా చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ మాట నిలబెట్టుకుంటున్నాడు. రైతులకు కేసీఆర్ నీళ్లు, పెట్టుబడి సాయం, ఎరువులు, నిరంతరాయ విద్యుత్తు ఇస్తే, అవి ఇప్పుడు ఆగిపోయాయి. పేదలకు కేసీఆర్ రెండు పడక గదుల ఇండ్లు కట్టియిస్తే, తను వేరేగా పాలన చేయాలని భావిస్తున్న రేవంత్‌రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజలు సొంతంగా కట్టుకున్న వేల ఇండ్లను కూల్చేసి తన మాట నిలబెట్టుకుంటున్నాడు. కేసీఆర్ అన్ని పథకాలు ఇచ్చేయగా, ఇంకేమీ మిగలనందున, తను వేరుగా చెయ్యాలని రేవంత్‌రెడ్డి అందాల పోటీలు, ప్రపంచ గుర్తింపు పొందిన ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీతో ఫుట్‌బాల్ ఆట ప్రజలకు చూపిస్తున్నాడు. బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లినా, దావోస్ ఆర్థిక సదస్సుకు వెళ్లినా, కేసీఆర్‌ను మర్చిపోకుండా కలవరిస్తూ, ఆయన పాలన గురించి విమర్శిస్తున్నాడు. అయితే ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఏండ్ల తరబడి తెలంగాణను దోచుకున్న టీడీపీతో అంటకాగి, రాష్ట్రావతరణను వ్యతిరేకిస్తూ, ప్రజలు ఉద్యమం చేస్తున్నప్పుడు వారిపై తుపాకీ తీసుకుని బయలుదేరిన వ్యక్తి రేవంత్ రెడ్డి. తెలంగాణ సిద్ధించిన తర్వాత స్వపరిపాలన ఫస్ట్ టర్మ్‌లో సేదతీరుతున్న ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా నాటి అధికార పార్టీ ఎమ్మెల్యేను కొనుగోలు చేయడానికి తన గురువు పంపితే రూ.50 లక్షల

# గోపాలపట్నంలో గోవద నిర్మూలనా కమిటీ సమావేశము..



తొండంగి ; కాకినాడ జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలు గా గోవధ జరగడా న్ని గమనించిన గ్రామ ప్రజలు హిందూ మనోభావాలకు అడ్డంకి కలిగించే దిశగా గోవధ నిర్మూలనా కార్యక్రమాల్ని అరికట్టడం పట్ల గ్రామ ప్రజలంతా ఏకతాటిపై సంఘీ భావం తెలిపారు.స్థానిక నేరెళ్లమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్త ఎడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి గోవధ నిర్మూలన కమిటీ నిర్ణయించారు.సనాతన హిందూ హైందవ ధర్మం ప్రకారం గ్రామంలో శ్రీ శ్రీ త్రిశక్తి స్వరూపిణి నేరెళ్లమ్మ అమ్మవారిని భద్రాచల రాముల వారు ఇలా అనేకమంది దేవతా మూర్తులు కొలువైన ఈ గ్రామంలో ప్రజలంతా గోవధ జరగ డం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ఊరంతా ఒక కమిటీగా ఏర్పడి గోవధ జరగకుండా ఉండటానికి మేమంతా సహకరిస్తామని గడప గడపకు సంతకాల సేకరణతో పాటు గోవద నిర్మూలన కమిటీ తీర్మానం చేశారు.ఊరంతా ఆయా మాసాలలో దేవతా మూర్తులను ప్రతినిత్యము స్మరిస్తూ భజన కాల క్షేపాలు చేస్తారు.హిందూ మనోభా వాలు దెబ్బ తినకుండా ఉండటం కోసమే ఇటువంటి తీర్మానాలు చేశామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ సృష్టిలో కులమత బేద తారత మ్యాలు లేకుండా అందరికీ ఆరో గ్యాన్ని అందించే ప్రధాత గా గోమా త ఎంతో ప్రసిద్ధి చెందిందని అలాం టి గోమాతను మన హిందూ భక్తు లంతా కాపాడాలని,శాంతియుతం గా సామరస్యంగా మన ఊరు సమస్యను మనమే పరిష్కరించు కునే దిశగా ఎటువంటి అల్లర్లు సృష్టించకుండా శాంతియుతంగా గోమాత యొక్క ఉపయోగాలు తెలిపి వారిలో మానవత్వాన్ని మేలుకొలుపు దిశగా అవగాహన కల్పించాలని కుల మతాలతో సంబంధం లేకుండా మనమంతా అన్నదమ్ములతో సమానమని గోమాతలో 33 వేల కోట్ల దేవ దేవుళ్ళు ఆవాసమై ఉన్నారని అలాంటి గోమాతను హింసించడం తప్పని శాంతియుత అంశాలతో వారిని మేలుకొల్పాలని,ఒకప్పుడు మనమంతా హిందువుల మేనని పరిస్థితుల ప్రభావం వల్ల మతమా ర్పిడి జరిగిందని అందుకే మన సోదరులును మనం శాంతియుతం గా వారి జీవనోపాధికి అడ్డంకి కల క్కుండా సమస్యను పరిష్కరించా లని అన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు ఇరు పార్టీల నాయ కులు పాల్గొన్నారు.

## అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దాల...



అయినవిల్లి.; అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు వీధి రౌడీ కంటే దారుణంగా మాట్లాడారని,అంబటి లాంటి వ్యక్తులు సమాజానికి చీడ పురుగులని ధ్వజమెత్తారు.చంద్ర బాబును దారుణంగా దూషించిన అంబటికి కఠిన శిక్షపడాల్సిందేన న్నారు.దిగజారి బూతులు మాట్లా డడం వైసీపీ నేతలకు అలవాటని సుబ్బారావు మండిపడ్డారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి,చేస్తున్న చంద్రబాబు వయసుకి,పదవికి గౌరవం ఇవ్వలే ని స్థాయికి దిగజారిపోవడమేనా అంబటి రాంబాబు నేర్చుకున్న రాజకీయం.అంటూ సుబ్బారావు ద్వజమెత్తారు.

### కుండలేశ్వర క్షేత్రంలో త్రిశూల స్నాన,

## చక్రస్నాన మహోత్సవములు



కాత్రేనికోన ; దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ కోనసీమశైవక్షేత్రం కుండలేశ్వరంలో గత 5 రోజులుగా జరుగుతున్నటు వంటి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మాఘ పౌర్ణమి ఆదివారం మహామాఘి పర్వదినం సందర్భం గా ఆలయంలో శేష హోమ,మహా పూర్ణాహుతి కార్యక్రమాలు పూర్తి చేసుకుని వృద్ధ గౌతమి నదీ తీరం నందు త్రిశూల స్నాన మహోత్స వం క్షేత్రపాలకుడైన వేణుగోపాల స్వామి చక్రస్నాన మహోత్సవము లు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సారధ్యంలో శైవాగమ విధాన ముగా టీటీడీ వార్షిక సత్కార పండి తులు బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూరి పండు శివాచార్య వారి బ్రహ్మత్వం లో అర్చకులు కాళ్ళకూరి కామేశ్వ రరావు పర్యవేక్షణలో అలాగే వేణు గోపాల స్వామి వారి చక్రస్నాన మహోత్సవాలు వైఖానస ఆగమ విధానముగా వైభవోపేతముగా నిర్వహించారు.ఒకేసారి శివకేశవ త్రిశూల చక్రస్నాన మహోత్సవాల్లో పాల్గొనడం జన్మజన్మల అదృష్టం గా భావించి అక్కడికి వచ్చిన గ్రామస్తులు వందలాది యాత్రికులు ఈ త్రిశూల స్నాన చక్రస్నాన మహోత్సవాల్లో పాల్గొని తరించారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉప్పలగుప్తం మండలం సంస్థాగత నిర్మాణ సమావేశం



ఉప్పలగుప్తం. ; పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ సారధ్యంలో ఆదివా రం ఉప్పలగుప్తం మండలం,గొల్లవిల్లి ఆడిటోరియం నందు మండల స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు.రాబో యే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత టిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు సమన్వయం తో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్రి బాబ్జీ,దంగేటి రాంబాబు,జెడ్పీటీసీ గెద్దం సంపద రావు,జిల్లా రైతు విభాగం అధ్యక్షు లు జిన్నూరి వెంకటేశ్వరరావు, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు చీకట్ల కిషోర్,జిల్లా పార్టీ కార్యదర్శి పొగాకు శ్రీను,జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు వంగా గిరిజ, సర్పంచ్ లు,జిల్లా,నియోజకవర్గ, మండల,గ్రామ స్థాయి నాయకులు, పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు నివాసంపై దాడిపై పినిపే శ్రీకాంత్ తీవ్ర ఆగ్రహం



ఉప్పలగుప్తం ; వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి అంబటి రాంబా బు నివాసంపై కూటమి నాయకు లు జరిపిన దాడిని అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,తిరుమల లడ్డూ వ్యవహారం లో వాస్తవాలను కప్పిపుచ్చేందుకే కూటమి ప్రభుత్వం ఇటువంటి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోం దని విమర్శించారు.ఒక మాజీ మంత్రి నివాసంపై గంటల తరబడి దాడులు చేసి ఆస్తి నష్టం కలిగించ డం రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని,ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. ప్రభుత్వం తన రెడ్ బుక్ రాజ్యాం గాన్ని వీడి అక్రమ అరెస్టులు ఆపక పోతే,వైఎస్సార్సీపీ శ్రేణులన్నీ కలిసి పెద్ద ఎత్తున నిరసనలకు సిద్ధమవు తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు,ఎంపీపీ, జడ్పీటీసీ,జిల్లా,నియోజకవర్గ,మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దయెత్తున పాల్గొని నిరసన తెలియజేసారు.

## మైన్స్ ఎన్విరాన్మెంట్ కన్సర్వేషన్ వీక్ (పబ్లిసిటీ అండ్ ప్రోపగండ)

# 202526లో కాంతారెడ్డి మైన్స్‌కు ప్రథమ బహుమతి.

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం **(ఆకాంక్ష) 01:** వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి లో గత సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన నిర్వహించిన గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో భాగంగా మైన్స్ ఎన్విరాన్మెంట్ కన్సర్వేషన్ వీక్202526 సంవత్సరానికి గాను విజయవాడ రీజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వెల్దుర్తి మండల













పరిధిలోని బోయినపల్లి కాంతారెడ్డి మైన్స్ కు ప్రతిష్టాత్మకమైన మొదటి బహుమతి లభించింది.ఈ బహుమతిని ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (×దీవీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంతారెడ్డి మైన్స్ తరఫున మానవ పాటి సుధీర్ రెడ్డి స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణ, ఖనిజ వనరుల సుస్థిర వినియోగం, గనుల నిర్వహణలో ఉత్తమ ప్రమాణాలు పాటించినందుకు ఈ అవార్డు లభించడం విశేషమని నిర్వాహకులు తెలిపారు.మన కర్నూలు జిల్లాలోనే ఉన్న కాంతారెడ్డి మైన్స్‌కు ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఇది జిల్లా గనుల రంగానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని స్థానికులు ఆకాంక్షించారు.పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, గనుల రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న కాంతారెడ్డి మైన్స్‌కు ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడుతూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలిపారు.

# సామాజిక సేవద్వారానే రోటరీ కి అంతర్జాతీయ గుర్తింపు...

### అంతర్జాతీయ రోటరీ జిల్లా కాన్ఫరెన్సు లో బొబ్బిలి రోటరీ ప్రతినిధులు.




బొబ్బిలి.. ; అంతర్జాతీయ స్థాయిలో రోటరీ విశ్వాసనీయమైన సామాజిక సేవలు అందించటం వల్లనే ప్రపం చ స్థాయిలో గుర్తింపు పొందినదని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అన్నారు.అంతర్జాతీయ రోటరీ జిల్లా 3020 కాన్ఫరెన్స్ కాకినాడలో ని నడుకుదురు కుసుమ సత్య కన్వెన్షన్ నంది డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యం లో కాకినాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు వరప్రసాద్ బాబు కాన్ఫరెన్స్ చైర్మన్ గా మూడురోజుల పాటు (జనవరి 30,31 ఫిబ్రవరి 1 వ తేదీవరకు) రోటరీ జిల్లా కాన్ఫరెన్స్ 2026 ను అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి రెండు వేల మంది రోటరీ ప్రతినిధులు హాజరయ్యారు. బొబ్బిలి నుండి 10 మంది డెలిగే ట్లుశ్రీ హరి,శివకాంత్, శ్రీనివాసన్,జి శ్రీనివాసరావు జయప్రకాష్,కృష్ణ మోహన్,పి వి ఏ మెర్సీ రాజ్ హాజ రయ్యి కాన్ఫరెన్స్ లో తమ వాణిని వినిపించారు.జె సి రాజు మాట్లాడు తూ శాస్వతంగా ఉండిపోయే సమాజానికి విస్తృత ప్రయోజనం చేకూర్చే ప్రోజెక్టుల నిర్మాణానికి నిధులను కేటాయించాలన్నారు. తద్వారా రోటరీ సమాజానికి మరెంత చేరువ అవుతుందన్నారు ఈ కార్యక్రమానికిముఖ్య అధితిగా అంతర్జాతీయ రోటరీ అధ్యక్షులు ప్రతినిధిగా పి.డి.జి.చందు అగర్వా ల్, ముఖ్య వక్తలుగా రిటైర్డ్ ఎ. కె. ఖాన్,మేకర్ ఎం. బాలమణి,సినీ పాటల రచయిత అనంత శ్రీరామ్, కర్ణాటక విద్వాంసురాలు ద్వారం లక్ష్మీ జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది పాల్గొని వివిధ అంశాల పై ఉపన్య సించారు.జె సి రాజు హైపర్ ఆదిని మర్యాద పూర్వకంగా కలిసి బొబ్బిలి రోటరీ క్లబ్ ను గురించి తెలియ చేసి మే నెలలో రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డుల కార్యక్రమానికి రావలసినదిగా ఆహ్వానించారు. హాజరైన కాన్ఫరెన్స్ ప్రతినిధులకు జైపూర్ తలపాగాలను ధరింపచేసి సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ జాతీయ ప్రతినిధులు పూర్వ జిల్లా గవర్నర్లు,జిల్లా చైర్మన్లు సభ్యులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు నివాసంపై దాడిపై పినిపే శ్రీకాంత్ తీవ్ర ఆగ్రహం



ఉప్పలగుప్తం. ; వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి అంబటి రాంబా బు నివాసంపై కూటమి నాయకు లు జరిపిన దాడిని అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,తిరుమల లడ్డూ వ్యవహారం లో వాస్తవాలను కప్పిపుచ్చేందుకే కూటమి ప్రభుత్వం ఇటువంటి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోం దని విమర్శించారు.ఒక మాజీ మంత్రి నివాసంపై గంటల తరబడి దాడులు చేసి ఆస్తి నష్టం కలిగించ డం రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని,ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. ప్రభుత్వం తన రెడ్ బుక్ రాజ్యాం గాన్ని వీడి అక్రమ అరెస్టులు ఆపక పోతే,వైఎస్సార్సీపీ శ్రేణులన్నీ కలిసి పెద్ద ఎత్తున నిరసనలకు సిద్ధమవు తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు,ఎంపీపీ, జడ్పీటీసీ,జిల్లా,నియోజకవర్గ,మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్దయెత్తున పాల్గొని నిరసన తెలియజేసారు.

## మాజీ సర్పంచును పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ.



అల్లవరం. ; అనారోగ్యంతో బాధపడుతున్న అల్లవరం మాజీ సర్పంచ్ నిచ్చిన కొళ్ల సుదర్శనరావు ని పరామ ర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ.అనురాధ వెంట జెడ్పీటీసీ కొనుకు గౌతమి,సర్పంచ్ లు బర్రె సీతారత్నం,రాపాక విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశెట్టి ఆదిబాబును ఘనంగా సన్మానించిన కుల సంఘ నాయకులు.



అమలాపురం.; 25 వ తారీకు జరిగిన పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీలో 105 కేజీల విభాగంలో తూర్పుగోదావరి జిల్లా పశ్చిమగోదావరి జిల్లా నుంచి మొదటి స్థానం సంపాదించి గోల్డ్ మెడల్ సంపాదించినందుకు ఆదివారం అమలాపురం కాపు ఉద్యోగ సేవా సమితి గండు వీధి శేషశయన కమిటీ సభ్యులు నల్లా వీధి కమిటీ సభ్యులు కలిసి ఘనంగా సత్కరించారు.

## మీకోసం సేవలు ఉపయోగించుకోండి జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్.



అమలాపురం... ; మీకోసం కాల్ సెంటర్ 1100 సేవల ను సద్వినియోగం చేసుకుని సమ స్యలను సమగ్రంగా పరిష్కరించు కోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో అర్జీదారులకు పిలుపునిచ్చారు. ఈనెల 2 వతేదీ సోమవారం స్థాని క కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:00 నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా స్థాయిలో సమస్యలు ఉన్నవారు ఈ యొక్క జిల్లాస్థాయి ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదికను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలి పారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కరం కాకపోయినా,లేదా తమ ఫిర్యా దులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడా నికి 1100 నంబ ర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీ లు నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని తమ సమస్య ల కు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు.రెవెన్యూ క్లినిక్ పేరిట నాలుగు కౌంటర్లు సమ స్యలు పరిష్కారం కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని కావున స్వయంగా వారి దృష్టికి సమస్యలను తీసు కుని వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## బాపట్లలో గ్రామీణ విలేకరుల పునఃశ్చరణ తరగతులు రెండో రోజు విజయవంతం






బాపట్ల. ; రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బాపట్లలో నిర్వహిస్తున్న గ్రామీణ విలేకరుల శిక్షణ కార్యక్రమం రెండో రోజు ఆదివారం ఘనంగా కొనసా గింది.సోషల్ మీడియా వినియో గం,ఫేక్ న్యూస్ నివారణ,వార్తల ధృవీకరణ, డిజిటల్ జర్నలిజం అంశాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు.ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు పాల్గొన్నారు.యాక్టివ్ జర్నలిజంలో బెస్ట్ ప్రశంసాపత్రం అందుకున్న జర్నలిస్ట్ మార్పు ఆనంద్ను ప్రత్యే కంగా అభినందించారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఏపీజేడబ్ల్యు అధ్య క్షులు రాంబాబు బీజేడబ్ల్యు అధ్య క్షులు బొద్దుకూరి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా?

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది.

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. గ్లామర్ పాత్రలకే పరిమితమైన జాన్వీ ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది. ఇప్పటివరకు జాన్వీ చేసిన ఏ పాత్రా ఆమెలోని టాలెంట్ ను బయటకు తీసుకొచ్చే స్కోప్ ను ఇవ్వలేదు. సౌత్ లో ఎన్టీఆర్ తో చేసిన దేవర లో కూడా జాన్వీ గ్లామర్ కే పరిమితమైంది తప్పింది నటనకు ప్రాధాన్యత లేదు. జాన్వీ ఆశలన్నీ పెద్ది పైనే! దీంతో యాక్టింగ్ పరంగా జాన్వీ ఆడియన్స్ లో ఎలాంటి ఆదరణ అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జాన్వీ తన ఆశలన్నింటినీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న పెద్దిపై పెట్టుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిలో జాన్వీ హీరోయిన్ గా కనిపించనుండగా, రీసెంట్ గా మూవీ నుంచి రిలీజైన చికిరి సాంగ్ లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ చికిరి సాంగ్ తో ఆకట్టుకున్న జాన్వీ అంతేకాదు, పెద్ది మూవీలో జాన్వీ కోసం బుచ్చిబాబు చాలా మంచి పాత్రను రాశారని, పెద్దిలో జాన్వీ క్యారెక్టర్ కథను ముందుకు నడిపే విధంగా ఉంటూనే, ఆ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే చికిరి సాంగ్ మిలియన్ల వ్యూస్ ను అందుకుని చార్ట్‌బస్టర్ గా నిలవగా, చరణ్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్ సాంగ్ ను రిపీట్స్ లో చూసేలా చేస్తున్నాయి. చూస్తుంటే జాన్వీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రేక్ పెద్ది మూవీతో దక్కేట్టుంది.

# గ్లింప్స్ ఈవెంట్ తోనే రికార్డు కొట్టనున్న మహేష్- జక్కన్న

అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు.



సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చంతా సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు రాజమౌళి సినిమాపైనే ఉంది. సినిమా మొదలైనప్పటి నుంచి ఎలాంటి అప్డేట్లు పంచుకోని డైరెక్టర్ జక్కన్న ఈ నెలలో భారీ ఈవెంట్ ప్లాన్ చేయడంతో సినీ ప్రియుల చూపంతా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వైపే మళ్లింది. అందులోనూ నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ పోస్టర్ రిలీజ్ చేసి ఇండస్ట్రీ చూపంతా తన వైపునకు తిప్పుకున్నారు. ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి రాజమౌళి తన సినిమాను అందరిలా కాకుండా భిన్నంగా చూపించాలనుకుంటారు. ప్రమోషన్స్ లోనూ డిఫరెండ్ చూపిస్తారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే ఫాలో అవుతున్నారు. అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు. ఇది ఈ నెల 15న హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ లోనే గ్రాండ్ గా జరగనుంది. ఈ ఈవెంట్ కోసం భారీ సెటప్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో గ్లింప్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే పనులు ప్రారంభమైపోయాయి. వేడుకకు 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తైన భారీ ప్లాట్ ఫామ్ సిద్ధం చేస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఈ రేంజ్ లో ఈవెంట్ స్టేజ్ సెట్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఘనత కూడా జక్కన్నకే దక్కనుంది. ఈ సెటప్ కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్ జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో లైవ్ స్ట్రీమింగ్ కూడా కానుంది. ఇది కూడా ఒక రకమైన రికార్డే కానుంది. ఓ సినిమాకు సంబంధించి గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ లైవ్ స్ట్రీమింగ్ అవ్వడం తొలిసారి. అయితే రాజమౌళి ఇప్పటికే అభిమానులకు హామీ ఇచ్చారు. ఈ నవంబర్ లో భారీ సర్ ప్రైజ్ ఉంటుందని చెప్పారు. ఆయన చెప్పారంటే, చేస్తారంతే అనే నమ్మకం ఫ్యాన్స్ లో కూడా ఉంది. నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %కూంజవతీఅంవఎవత్% ఈ పోస్టర్ చూస్తేనే ఏదో గట్టిగా ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. తెలుగులో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని జానర్ ను చూపించనున్నాడు. ఇక రానున్న వారంలో కూడా మరికొన్ని అప్డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం మూవీటీమ్ క్లైమాక్స్ షూటింగ్ లో బిజీ బిజీగా ఉంది. హీరోయిన్ గా నటిస్తున్న ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చేసింది. కీలక పాత్రలపై సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. గ్లోబ్ ట్రాటర్ గా ఇది పాన్ వరల్డ్ రేంజ్ రానుంది.

# పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?

రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి" విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా 'పెద్ది' సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" సాంగ్ 676.4 (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది. %కూశ్రీంశీ =ఝుఃం% - హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, "చికిరి చికిరి" ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.

# డే 1 రికార్డ్.. అఖండ 2 కొట్టగలదా?



2025 బాక్సాఫీస్ ప్రయాణం దాదాపు ఎండింగ్ కి వచ్చేసింది. ఈ ఏడాది చాలా భారీ సినిమాలు, భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చాయి. కొన్ని హిట్టయ్యాయి, కొన్ని ఫ్లాప్ అయ్యాయి. కానీ, "ఓపెనింగ్ డే మానియా" అంటే ఏంటో చూపించింది మాత్రం రెండే రెండు సినిమాలు. ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర "డే 1" వంద కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఇప్పుడు కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. ఈ ఏడాది ఆ ఫీట్‌ను అందుకున్నవి రెండే సినిమాలు. ఈ లిస్ట్‌లో మొదటిది, కోలీవుడ్ నుంచి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ'. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో విడుదలకు ముందు ఉన్న హైప్, రజనీ స్టైల్ కలిసి.. ఆ సినిమాకు మొదటి రోజు 100 కోట్లకు పైగా ఓపెనింగ్ తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత సినిమా ఫ్లాప్ అయినా, ఓపెనింగ్ మాత్రం రికార్డే. ఇక రెండోది, టాలీవుడ్ నుంచి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ'. పవన్ మానియాకు, సుజీత్ స్టైలిష్ టేకింగ్ తోడవ్వడంతో 'ఓజీ' కూడా ఫస్ట్ డే 100 కోట్ల క్లబ్‌లో ఈజీగా అడుగుపెట్టింది. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ఇప్పుడు, 2025 ముగింపులో అందరి కళ్లూ ఒకే ఒక్క సినిమాపై పడ్డాయి. డిసెంబర్ 5న రాబోతున్న 'అఖండ 2'. 'అఖండ'కు సీక్వెల్, బాలకృష్ణ బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ప్రశ్న ఇప్పుడు సినిమా హిట్టా ఫ్లాపా అని కాదు.. 'అఖండ 2' ఈ 100 కోట్ల ఓపెనింగ్ క్లబ్‌లో మూడో సినిమాగా నిలవగలదా? అనేది అసలు పాయింట్. 'అఖండ 2'కు ఉన్న పాజిటివ్ వైబ్స్ మామూలుగా లేవు. ఇది ఒక నార్మల్ సీక్వెల్ కాదు. బాలయ్య 'అఘోరా' గెటప్‌కు ఉన్న క్రేజ్, బోయపాటి మార్క్ 'పూనకాలు' తెప్పించే ఎలివేషన్స్, దానికి తోడు థమన్ మ్యూజిక్.. ఈ కాంబోకు తిరుగులేదు. ఫస్ట్ సింగిల్ "అఖండ తాండవం" కోసం ఏకంగా శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ లాంటి ఇద్దరు లెజెండ్స్‌ను దించడం చూస్తే, థమన్ ఏ రేంజ్‌లో ప్లాన్ చేశాడో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి అయితే, 100 కోట్ల ఓపెనింగ్ అనేది మాటలు కాదు. దానికి కేవలం తెలుగు రాష్ట్రాల్లో రికార్డులు బద్దలు కొడితే సరిపోదు. పాన్‌ఇండియా రేంజ్‌లో, ముఖ్యంగా హిందీ, తమిళ, కన్నడ మార్కెట్లలో కూడా ఒకేసారి భారీ ఓపెనింగ్ రావాలి. 'అఖండ' మొదటి భాగం తెలుగులో ఇండస్ట్రీ హిట్ రేంజ్ ఆడినా, దాని ఫస్ట్ డే వరల్డ్‌వైడ్ కలెక్షన్ 100 కోట్లు దాటలేదు. ఇప్పుడు సీక్వెల్, మొదటి భాగం కంటే 5 రెట్లు పెద్ద ఓపెనింగ్ తెస్తేనే ఈ ఫీట్ సాధ్యమవుతుంది. 'కూలీ'కి రజనీన్ లోకేష్ కాంబో, 'ఓజీ'కి పవన్ సుజీత్ క్రేజ్ వర్కవుట్ అయ్యాయి. మరి, బాలయ్య బోయపాటి అనే బ్రాండ్.. ఆ ఇద్దరు సూపర్ స్టార్ల ఓపెనింగ్ డే రికార్డును అందుకునేంత పవర్ చూపిస్తుందా? అనేది పూర్తిగా ట్రైలర్ క్రియేట్ చేయబోయే హైప్ మీదే ఆధారపడి ఉంది. ట్రైలర్ గనుక 'అఖండ 1'కి మించి "జాతర" మోడ్‌లో ఉంటే, ఈ రికార్డును కొట్టడం అసాధ్యమేమీ కాకపోవచ్చు.

# సైక్ సిద్ధార్థ్ టీజర్ రిలీజ్..

ఈ మధ్యకాలంలో సెన్సార్ బోర్డు ఎన్ని కోతలు విధించినప్పటికీ కూడా అటు దర్శకనిర్మాతలు ఏదో ఒక బూతు సన్నివేశాలను సినిమాలో పెట్టడం.. బూతు పదాలను వాడడం సహజం అయిపోయింది. ఒకప్పుడు బూతు మాట్లాడడం అంటేనే మహా పాపంగా భావించే కాలం నుండి నేడు సినిమాలలో కూడా ఈ పదాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నారు అంటే.. ఈ పదాలను ప్రజలు ఎంత అవలీలగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ పదాలు వినడానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా.. సినిమాలలో పదేపదే ఉపయోగిస్తూ.. చూసే ఒక వర్గం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇకపోతే ఇలాంటి పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు చెప్పినా.. ఇవి సహజంగా వాడే పదాలే కదా అంటూ దర్శకనిర్మాతలు కూడా సమర్థించుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలాంటి బూతు పదాలతోనే మనం ముందుకు రాబోతున్నారు నందు. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ప్రముఖ హీరో నందు తాజాగా నటించిన చిత్రం సైక్ సిద్ధార్థ్.. తాజాగా హీరో క్యారెక్టరైజేషన్ ను రివీల్ చేస్తూ టీజర్ విడుదల చేశారు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నందు హీరో మాత్రమే కాకుండా రచన కూడా అందించారు. ఆసియన్ సురేష్ సంస్థలు నిర్మాణ భాగస్వామ్యం కాగా.. క్యాస్టింగ్ లో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా తదితరులు నటిస్తున్నారు. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. సినిమా విషయానికి వస్తే.. తాజాగా విడుదల చేసిన టీజర్ లో హైదరాబాదులో ఉండే ఒక యువకుడి పాత్రలో నందు నటిస్తున్నట్లు చూపించారు. నగర వాతావరణం మనుషుల ప్రవర్తన చూసి విసిగిపోయిన సైకో తరహాలో మాటకు ముందు.. వెనుక బూతులు లేనిదే సంభాషణ చేయలేడు. స్నేహితుడైనా.. ప్రియురాలైనా.. ఈయన మాటలకు బెదిరిపోవాల్సిందే. యూత్ ని టార్గెట్ చేయడమే ఈ కథ ప్రధాన ఉద్దేశం గా అనిపిస్తుంది. ఇకపోతే ఆర్టిస్ట్ గా నందు మంచి పెర్ఫార్మర్ అయినప్పటికీ కనీసం ఫ్యామిలీతో కూర్చుని టీజర్ కూడా చూడలేనంత బూతులు ఇందులో పుష్కలంగా కనిపిస్తున్నాయి. మరి దీనిపై ఇటు ఆడియన్స్ లో అటు అభిమానులలో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఇక నందు విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ భాషా చిత్రాలలో నటుడిగా నటించడమే కాకుండా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు. నందు 2006లో వచ్చిన ఫోటో సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రేమించే రోజుల్లో, 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, రభస, ఐస్ క్రీమ్ 2, పెసరట్టు, సవారి, సెహరి, బొమ్మ బ్లాక్ బస్టర్, ప్రసన్న వదనం వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కాకుండా హీరోగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు నందు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఎప్పుడు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించిన నందు మరో కొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. మరి ఈ సినిమాతో నందు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి. ఇకపోతే సింగర్ గీతామాధురిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.




# రేసు గుర్రం' నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు



రేసు గుర్రం చిత్రంలో తనదైన అద్భుత నటనతో అలరించిన బాలీవుడ్ నటుడు రవికిషన్ రాజకీయాల్లోను చురుగ్గా ఉన్న సంగతి తెలిసిందే. భాజపా ఎంపీగా ఆయన ప్రజా జీవితంలో సేవాకార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆయనకు పంజాబీ డాన్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు కాల్ రావడం సంచలనమైంది. రవికిషన్ ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భాజపా తరపున స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. %కూశ్రీంశీ =ఝుఃం% - ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి మేం అతడిని చూసుకుంటాం! అంటూ హత్యా బెదిరింపును ఎదుర్కొన్నాడు. కాల్ చేసిన వ్యక్తులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కి చెందిన వాళ్లమని చెప్పుకున్నట్టు తెలిసింది. రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తార్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ఎంపీ జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్ ఫోన్‌కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. నాలుగు రోజుల క్రితం తనకు 7904161800 నంబర్ నుంచి ఫోన్ కాల్ లో వచ్చిన బెదిరింపు వివరాలను ప్రవీణ్ శాస్త్రి వివరించారు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఈసారి మోడీ - యోగి ఇద్దరూ వెళ్లిపోతారు! అని బెదిరిస్తూ, ఎంపీ రవి కిషన్‌ను జాగ్రత్తగా చూసుకుంటా నని సదరు గ్యాంగ్ స్టర్ బెదిరించాడు. బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. తాజా బెదిరింపును అనుసరించి రవికిషన్ తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాడని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడికి ఉన్న ప్రమాదం దృష్ట్యా పోలీసులు భద్రత పెంచాలని కోరుతున్నారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %కూంజవతీఅంవఎవత్% ఎంపీ రవి కిషన్ ప్రస్తుతం ప్రజా జీవితంలో చాలా చురుగ్గా ఉన్నారని , బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ శాస్త్రి ప్రభుత్వానికి భద్రతను పెంచాలని లేఖ రాశారు. ఎంపీ రవికిషన్ అధికార పార్టీ భాజపా తరపున ప్రచార కార్యక్రమాలలో చాలా చురుగ్గా ఉన్నారు. అతడికి బెదిరింపులు రావడంతో భాజపా నేతల్లో ఆందోళన నెలకొంది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుండి వచ్చిన కాల్ ను అనుసరించి పూర్తి సమాచారం తెలుసుకునేందుకు, బెదిరింపు స్థాయిని అంచనా వేయడానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరేళ్ల తర్వాత మళ్లీ కలవబోతున్న స్టార్స్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇంతకుముందు సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ప్రముఖ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని దారుణంగా కాల్చి చంపిన సంగతి తెలిసిందే. సల్మాన్‌ని అతడి కుటుంబాన్ని చంపేస్తామని పదే పదే హెచ్చరికలు పంపుతున్నాడు. ఇప్పుడు మరో నటుడు రవికిషన్ కి గ్యాంగ్ స్టర్ నుంచి బెదిరింపులు రావడంతో సెలబ్రిటీ ప్రపంచం ఆందోళనలో ఉంది. పోలీసులు ప్రస్తుతం రవికిషన్ బెదిరింపుల మ్యాటర్ ని సీరియస్ గా తీసుకున్నారని సమాచారం.

## మంథనిలో గంగాపురిలో

# వ్యక్తులపై కోతులు మూకుమ్మడి దాడి....



మంథని//ఫిబ్రవరి 01ఆకాంక్ష : మంథని మున్సిపాలిటీ పరిధిలో కోతులు గంగాపురి కి చెందిన వ్యక్తులపై కోతులు మూకుమ్మడి దాడి చేశాయి. ఈ దాడిలో గంగాపురికి చెందిన తాటి రమేష్ గౌడ్, కోరా కొప్పుల సుధాకర్ గౌడ్, తాటి లక్ష్మణ్ గౌడ్, పద్మశాలి వీధిలోని పినగాని సరోజన పై కోతులు మూకుమ్మడి దాడి చేశాయి. ఈ కోతుల బెడద రోజురోజుకీ మితిమీరి పోతున్నాయని ఎన్నిసార్లు ఎన్ని పేపర్లలో వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడంలేదని గంగాపురి గ్రామ ప్రజలు తెలిపారు. గంగాపురి గ్రామ ప్రజలు ఈ కోతులతో జాగ్రత్తగా ఉండాలని గాయపడిన వ్యక్తులు హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ కోతులను గ్రామాల నుండి అడవిలోకి పంపించాలని ప్రజలందరూ కోరుతున్నారని ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులపై

# బీఆర్ఎస్ యూత్ నిరసన...



ఓదెల//ఫిబ్రవరి 01ఆకాంక్ష : ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చట్ట విరుద్ధంగా సిట్ నోటీసులు జారీ చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో గంటపాటు రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేస్తూ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. నిరసనలో భాగంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడానికి కార్యకర్తలు యత్నించగా, సమాచారం అందుకున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పోలీసుల జోక్యంతో పరిస్థితి సర్దుమణిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్‌తో పాటు రౌతు జలపతి, చెర్లపల్లి సురేష్ గౌడ్, బినవేణి పరశురాములు, ఎండి అజారుద్దీన్, గడ్డం అజయ్, శ్రీనివాస్ రెడ్డి, వంగ అయిలు కుమార్, పూసల సుమన్, గోషిక కమల్, దొడ్డిపల్లి శ్రీనివాస్, చెరుకు సాగర్, గట్టు వినయ్ గౌడ్, వెంపటి అనిల్, మనోహర్ రెడ్డి, చలిగంటి వెంకటేష్, నవీన్, స్నేహిత్, వర్షిత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఈ నిరసనలో భాగమై సంఘీభావం తెలిపారు.



## అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి

# ఎన్ఆర్ఐ ఈ.ఎల్. అనిల్ కుమార్ గౌడ్....



వెల్దుర్తి//ఫిబ్రవరి 01ఆకాంక్ష : కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గమైన వెల్దుర్తి మండల కేంద్రంలో నీ తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్ఆర్ఐ మాట్లాడారు. రాజకీయాలపై ఆసక్తి, సేవా దృక్పథం తనకు వారసత్వంగా వచ్చాయని భావిస్తూ వెల్దుర్తి పట్టణానికి చెందిన ఈ ఎల్ రమణ గౌడ్ కుమారుడు యువకుడు, ఎన్ఆర్ఐ ఈ.ఎల్. అనిల్ కుమార్ గౌడ్ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నామన్నారు .గతంలో తమ కుటుంబ పెద్దలు రాజకీయాల్లో కీలక పదవులు నిర్వహిస్తూ ప్రజాసేవకు అంకితమయ్యారని ఆయన గుర్తు చేశారు. ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లి చదువుకున్న తాను, ఎన్ఆర్ఐగా పలు దేశాల్లో అభివృద్ధి నమూనాలను ప్రత్యక్షంగా పరిశీలించానని తెలిపారు. ఆ అనుభవాన్ని తన పుట్టిన గడ్డ అయిన వెల్దుర్తి గ్రామ అభివృద్ధికి వినియోగించాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నానని వెల్లడించారు. గ్రామ పాలనలో లంచాలు, భూకబ్జాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వనని ఆయన స్పష్టంగా చెప్పారు. ప్రజల నమ్మకమే తనకు అసలైన మూలధనమని, పారదర్శకమైన పాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, యువతకు ఉపాధి అవకాశాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. వెల్దుర్తి గ్రామాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో తాను, తన కుటుంబం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధికి నిజమైన మార్పు తీసుకురావాలంటే ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొంటూ, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో తనను మరియు తన కుటుంబాన్ని ఆశీర్వదించాలని ఈ.ఎల్. అనిల్ కుమార్ గౌడ్ గ్రామ ప్రజలను కోరారు.

# గుండేటి సదయ్య సేవలు మరువలేనివి..



ఓదెల//ఫిబ్రవరి 01ఆకాంక్ష : ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి స్వర్గీయ గుండేటి సదయ్య 11వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలిచిన సదయ్య సేవలు మరువలేనివని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. ఆయన సోదరుడు గుండేటి ఐలయ్య యాదవ్ కూడా ప్రజల మనసులను గెలుచుకుంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సదయ్య సమాధి వద్ద ఘన నివాళులర్పణ జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై కుట్రలను తిప్పికొడతాం..

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ మండిపాటు...



పెద్దపల్లి/ఫిబ్రవరి 01ఆకాంక్ష : పెద్దపల్లి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, యువ నాయకులు దాసరి ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించి, ప్రజల సంక్షేమానికి అంకితంగా పనిచేసిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎస్ఐటీ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపేనని ఆరోపించారు. ప్రజా సమస్యలను విస్మరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత రాజకీయ లాభాల కోసమే ఈ తరహా విచారణలు చేయడం దురదృష్టకరమన్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ కావాలనే కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా డైవర్షన్ రాజకీయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై దాడులు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, కొయ్యడ సతీష్ గౌడ్, మోబిన్, బిక్షపతి, పెంచాల శ్రీధర్, సురేష్ బాబు, స్వామి, బెక్కం ప్రశాంత్‌తో పాటు బీఆర్ఎస్ యూత్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొగ్గుకుంభకోణం, జలదోపిడీపై బీఆర్ఎస్ పోరాటాన్ని తట్టుకోలేకే కుట్ర...

### తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై

### రేవంత్ సర్కార్ దుర్మార్గపు తీరు...

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి

### భయమే కారణం...

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

### చందర్...



గోదావరిఖని//ఫిబ్రవరి 01ఆకాంక్ష : బొగ్గుకుంభకోణం, జలదోపిడీ అంశాలపై బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పోరాటాన్ని తట్టుకోలేక రాష్ట్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై సిట్ నోటీసులు జారీ చేయడం కక్షసాధింపు చర్యేనని వారు తీవ్రంగా మండిపడ్డారు. సిట్ నోటీసుల నేపథ్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదేళ్లపాటు రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. యావత్ తెలంగాణ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన నాయకుడిపై ఇలాంటి చర్యలు దుర్మార్గమని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, అదే భయంతో బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సిట్‌లో ఉన్నది పోలీసులా లేక సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యమా? అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చేసిన చిల్లర ప్రయత్నమే ఈ సిట్ నోటీసులని దుయ్యబట్టారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేసీఆర్‌తో రాజకీయంగా పోటీ పడాల్సిన ప్రభుత్వం విధ్వంస రాజకీయాలకు పాల్పడుతోందని ప్రశ్నించారు. ఎర్రవెల్లిలో కేసీఆర్ నివాసం ఉంటే, నందినగర్లో నోటీసులు ఇవ్వడం ఏమిటని నిలదీశారు. కేసీఆర్‌కు సిట్ నోటీసుల అంశాన్ని మేధావులు, కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు గమనించి తీవ్రంగా పరిగణించాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై అక్రమ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సాకుగా చేసుకుని కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి స్టంట్ రాజకీయాలకు పాల్పడుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్షంపై దాడులు చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ కక్షపూరిత పాలన సాగుతోందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్న ప్రజలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, మురళీధర్ రావు, గుంపుల లక్ష్మి, జక్కుల తిరుపతి, జడ్సన్ సట్టు శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, కోడి రామకృష్ణ, గుర్రం పద్మ, రమ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కోటలు బద్దలు కొట్టడానికి “సింహం“ వస్తోంది...

### చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల

### దొంగనాటకం...

### ఏఐఎఫ్‌బీ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్

### నిప్పులు...





పెద్దపల్లి టౌన్//ఫిబ్రవరి 01ఆకాంక్ష : పెద్దపల్లి మున్సిపాలిటీలో సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించి నిజమైన మార్పుకు శ్రీకారం చుట్టాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌బీ పార్టీ తరఫున పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో పాటు 26 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు టికెట్లు ఖరారు చేసి వెల్లడించారు. హామీలు అమలు చేయలేని కాంగ్రెస్, అధికారంలో ఉండి ప్రశ్నించలేని బీఆర్ఎస్, ప్రజా సమస్యలపై మౌనంగా ఉన్న బీజేపీలను ఓడించి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజలు మోసపోతే గోసపడాల్సిందేనని, ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయి పట్టణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. అధికార పార్టీ చేసే తప్పిదాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్షమే అధికార పార్టీతో ములాఖాత్ అయిందని ప్రజలు గుర్తించాలన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బీసీ బిడ్డ అయిన చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి గద్దె దించారని, కానీ పెద్దపల్లి మున్సిపాలిటీలో మాత్రం మాజీ ఎమ్మెల్యే కుమార్తెపై ఎందుకు అవిశ్వాసం పెట్టలేదో ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. ఓసీ బిడ్డపై అవిశ్వాసం పెట్టకుండా అన్ని పార్టీలు కలిసిపోయిన విషయం పట్టణ ప్రజలు గమనించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వైఫల్యాలతో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా రెండేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మోసాలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే నిధులు వస్తాయన్న ప్రచారం పూర్తిగా తప్పని, కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాలిటీలకే వస్తాయన్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. త్వరలో తెలంగాణ జాగృతి నేత కవితతో కలిసి పెద్దపల్లి పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఏఐఎఫ్‌బీతెలంగాణ జాగృతి కలిసికట్టుగా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ పాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను ప్రకటించారు. 2వ వార్డు నుంచి ములుమూరి కావేరి, 3వ వార్డు నుంచి కుక్క మల్లేష్, 4వ వార్డు నుంచి ఆడెపు సుధాకర్, 5వ వార్డు నుంచి తాండ్ర మహేష్, 6వ వార్డు నుంచి కుంభం సునీతా సంతోష్, 8వ వార్డు నుంచి కుక్క భారతి, 10వ వార్డు నుంచి పెర్కపూజ భాస్కర్, 12వ వార్డు నుంచి గులం ఖాజాపాష, 13వ వార్డు నుంచి ఎస్. తిరుమలరావు, 14వ వార్డు నుంచి సాబీర్ ఖాన్, 15వ వార్డు నుంచి కొలిపాక శ్రీనివాస్, 17వ వార్డు నుంచి కొలిపాక చిరంజీవి, 18వ వార్డు నుంచి కొలిపాక సంపత్, 20వ వార్డు నుంచి గణపతి నిర్మల, 21వ వార్డు నుంచి బండారి సుమన్ గౌడ్, 23వ వార్డు నుంచి జడల సురేందర్, 25వ వార్డు నుంచి కుక్క జ్యోతి, 26వ వార్డు నుంచి కుక్క శ్రావణ్, 29వ వార్డు నుంచి వేల్పుల రజిత, 30వ వార్డు నుంచి ముక్సదా బేగం, 32వ వార్డు నుంచి మద్రిపల్లి జలజ సతీష్, 33వ వార్డు నుంచి గంగుల సంధ్యారాణి, 34వ వార్డు నుంచి జమీర్ ఉద్దీన్, 36వ వార్డు నుంచి రయిసా తబస్సుమ్‌లకు టికెట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. పెద్దపల్లి ప్రజలు ఈసారి పార్టీలు కాదు, ప్రజల గొంతుగా నిలిచే సింహం గుర్తును గెలిపించాలని కొలిపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## సౌమ్య కుటుంబానికి

# రూ.కోటి ప్రభుత్వ ఆర్థిక సాయం: మంత్రి జూపల్లి



హైదరాబాద్//ఫిబ్రవరి 01ఆకాంక్ష : నిజామాబాద్ గంజాయి ముఠా దాడిలో గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సౌమ్య కుటుంబానికి రూ.కోటి ప్రభుత్వ ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సౌమ్య విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎక్స్ జ్ విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఆయుధాలు సమకూర్చుతామని జూపల్లి కృష్ణారావు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల పై బిజెపి

# ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం



హైదరాబాద్//ఫిబ్రవరి 01ఆకాంక్ష : తెలంగాణలో రాబోయే మున్సిపల్ & మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలు, ప్రచార కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయడంతో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈసమావేశంలో మహారాష్ట్ర మంత్రి & ఎన్నికల ఇన్‌చార్జ్ శ్రీ అశీష్ షెలార్ గారు, రాజస్థాన్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు & ఎన్నికల కో-ఇన్‌చార్జ్ శ్రీ అశోక్ పర్ణామి తదితరులు పాల్గొన్నారు.

# వెండి ధర ఎందుకు పెరుగుతోంది?




కొన్ని రోజుల క్రితం వరకు 10 గ్రాముల బంగారం ధరకు అటు ఇటు సమానంగా కిలో వెండి ధరలు ఉండేవి. అందుకే మనం ఎక్కువగా వెండిని పట్టించుకునేవాళ్లం కాదు. “ఎప్పుడైనా కొనచ్చులే” అనే ధీమాతో దీని విలువను తక్కువగా చూసే వాళ్లం. తనను తక్కువగా చూసిన వాళ్ల తిక్క కుదుర్చాలని డిసైడ్ అయిందనుకుంటా.. లక్షన్నర నుంచి జెట్ స్పీడ్‌లో రూ.4 లక్షలకు (కిలో వెండి) చేరి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.ంవెండి ధర ఎందుకు పెరుగుతోంది కొన్ని రోజుల క్రితం వరకు 10 గ్రాముల బంగారం ధరకు అటు ఇటు సమానంగా కిలో వెండి ధరలు ఉండేవి. అందుకే మనం ఎక్కువగా వెండిని పట్టించుకునేవాళ్లం కాదు. “ఎప్పుడైనా కొనచ్చులే” అనే ధీమాతో దీని విలువను తక్కువగా చూసే వాళ్లం. తనను తక్కువగా చూసిన వాళ్ల తిక్క కుదుర్చాలని డిసైడ్ అయిందనుకుంటా.. లక్షన్నర నుంచి జెట్ స్పీడ్‌లో రూ.4 లక్షలకు (కిలో వెండి) చేరి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇంతటితో అయిపోలేదు.. అసలు నేను తగ్గేదేలే, మీకు అందేదేలే అంటూ పెరుగుతూ పోతూనే ఉంది.. ఇంతకీ వెండి కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఇంత భారీగా పెరగటానికి కారణాలేమై ఉంటాయి ఏముంది దీనికి కూడా ఆ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే కారణం అనుకుంటున్నారా అలాగే పెరుగుట విరుగుట కొరకే అన్నట్లుగా.. ట్రంప్ దిగిపోతే పెరిగిన ఈ ధరలు డమాల్‌మని పడిపోతాయని కలలు కంటున్నారా అయితే ఇది మీకోసమే.. పారిశ్రామిక రంగాల్లో వాడకంతో.. కరోనా వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత ఏ రోగం వచ్చినా కరోనా వ్యాక్సిన్ వల్లే అన్నట్లుగా ప్రపంచంలో జరిగే ప్రతి చిన్న సమస్యకు డొనాల్డ్ ట్రంప్‌కు ఆపాదించటం మనకు అలవాటైపోయింది. కానీ నిజానికి వెండి ధరలు పెరగటానికి పలు ఆర్థిక, పారిశ్రామిక, గ్లోబల్ కారణాలు ఉన్నాయి. ఒకప్పుడు వెండిని ఎక్కువగా ఆభరణాలకు, దేవుళ్ల విగ్రహాలకు, గృహ అలంకరణాలకు, వంట పాత్రలుగా మాత్రమే వాడేవారు.. అంతకు మించి వేరే రంగంలో వెండికి అంత ప్రాధాన్యం ఉండకపోయేది. అయితే, ఇటీవల కాలంలో వెండిని పారి శ్రామిక రంగంలో విపరీతంగా వినియోగిస్తున్నారు. సౌర ప్యానెల్స్, మొబైళ్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, వైద్య పరికరాలు.. ఇలా తదితర వస్తువుల తయారీల్లో వెండిని బాగా వాడుతున్నారు. అందుకే డిమాండ్ పెరిగి ధరలు కూడా పెరుగుతున్నాయి.

### వెండి వాడకం ఎప్పటినుంచో ఉన్నా..

వెండిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించడం 20వ శతాబ్దంలో ప్రారంభమైంది. 21వ శతాబ్దంలో మరింత పెరిగింది. 1930–50 మధ్య ఎలక్ట్రిసిటీ, టెలికమ్యూనికేషన్ కోసం, 1950–80 మధ్య ఎలక్ట్రానిక్స్, ఫోటోగ్రఫీ, రక్షణ రంగాలలో వాడారు. 2000 తర్వాత కంప్యూటర్లు, మొబైళ్లలో విస్తృతంగా ఉపయోగించారు.. ఇక 2010 తర్వాత సౌర ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, 5+ టెక్నాలజీ వలన డిమాండ్ ఎక్కువైంది. పారిశ్రామిక రంగాల్లో వెండికి ఇంత డిమాండ్ ఉండటానికి కారణం.. వెండి తక్కువ ధర, మంచి కండక్టివిటీ, తక్కువ ఆక్సిడేషన్, బ్యాక్టీరియా-వైరస్ నివారణ లక్షణాలతో ఉపయోగపడుతోంది. వేడిని వేగంగా పంపుతుంది. చాలా తక్కువ పరిమాణంలోనే మంచి ఫలితం ఇస్తుంది. పైగా వెండిని నాణ్యత తగ్గకుండా రీసైకిల్ చేసి మళ్లీ ఉపయోగిం చవచ్చు. ఈ కారణాల వల్ల వెండి ధరలు పెరిగాయి.

### అంతర్జాతీయ అనిశ్చితి..

ఇక అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడడం, ద్రవ్యోల్బణం పెరగడం, షేర్ మార్కెట్ పడిపోవటం, ప్రపంచ ఆర్థిక, రాజకీయ అస్థిరతలు వంటి కారణాలు ఇన్వెస్టర్లను ‘సేఫ్ హేవెన్ (ఆర్థిక భద్రత)‘ బంగారం, వెండి వంటి విలువైన లోహాల్లో పెట్టుబడి పెడతారు. ఈ కారణంగా డిమాండ్ పెరిగి బంగారం వెండి ధరలు అమాంతం పెరుగుతాయి. మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. దీ=×జూ దేశాలు డాలర్ బదులు బంగారం, వెండి రూపంలో ట్రాన్సాక్షన్ చేసే యోచనలో ఉన్నాయి. దీంతో ప్రభుత్వాలు, పెద్ద పెట్టుబడి దారులు వెండి నిల్వలను పెంచుకుంటున్నారు. ఈ కారణాల వల్ల కూడా ధరలు అధికంగా పెరుగుతున్నాయి.

### గనుల తగ్గుదల..

ఇక సరఫరా పరిమితులు కూడా వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయి. ఎందుకంటే.. వెండి నేరుగా గనుల ద్వారా లభించడం కష్టం. దీనిని జింక్, కాపర్ వంటి ఇతర లోహాల తవ్వకాల్లో ఉప ఉత్పత్తిగా వెలికి తీస్తారు. అయితే కొన్నాళ్లుగా పెద్ద గనుల తవ్వకాల ఉత్పత్తి తగ్గ తుండటం, కొత్త ప్రాజెక్టుల ఆలస్యం వంటి కారణాల వల్ల వెండి ఉత్పత్తి తగ్గుతోంది. సప్లై కన్నా డిమాండ్ ఎక్కువ అవ్వటంతో సాధారణ పెట్టుబడిదారులు మాత్రమే కాదు, ప్రభుత్వాలు, పెద్ద సంస్థలు కూడా వెండి నిల్వలను పెంచుకో వడానికి ప్రయత్నిస్తున్నాయి.

### సురక్షిత పెట్టుబడి..

భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర పవర్, ఇతర పరి శ్రమల్లో సబ్‌స్టిట్యూట్ (ూశ్రీవతీఅఖఅజవ మీఖ్‌వతీఋశ్రీం) వస్తే వెండి డిమాండ్ కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే, కొత్త గనుల తవ్వకాలు పెరగడం వల్ల సరఫరా పెరిగి ధరలు కొంత తగ్గవచ్చు.. అయితే, ఇది పూర్తి క్షీణతగా చెప్పలేం. అందుకు అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం వెండి మీద పెట్టుబడి పెట్టడం, సేఫ్ పెట్టుబడిగా చూడవచ్చు..

## మెదక్ జిల్లా పాపన్నపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం....



పాపన్నపేట//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అక్రమ కేసుల విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు దండోల సామెల్ మాట్లాడుతూ, రాజకీయ ప్రతీకారంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ విపక్షాలపై అక్రమ చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం దిగుతోందన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతలకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఆడపడుచులకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ పెంపు వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ బూస్నెల్లి కిషన్ మల్కయ్య, కరచాకలి మల్లేశం, మెతుకు మల్లేశం, ఎర్ర చాకలి మల్లేశం, గణేష్, విట్టల్, యాకోబ్ తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

## సిట్ నోటీసులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం....

### మంథని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్...



రామగిరి//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ నోటీసులు జారీ చేశారనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని లక్ష్యంగా చేసుకుని దర్యాప్తుల పేరుతో వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆరోపించారు.ఈ నిరసనలో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో బేగంపేట ఎక్స్ రోడ్ నుంచి సెంటినరీ కాలనీ, కల్వచర్ల వరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన ప్రజాస్వామ్య మాండేట్‌ను గౌరవించకుండా ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని దర్యాప్తుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించడం అనుచితమని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా మారతాయని హెచ్చరించారు.ఫోన్ ట్యాపింగ్ అంశంపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరగాలని, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా సిట్ వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ తరహా చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## కేసీఆర్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి...

### బీఆర్ఎస్ నేతల రాస్తారోకో...





ఆదిలాబాద్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని గులాబీ సైన్యం ఘాటుగా ఖండించింది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమై ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నదని, ఆ వైఫల్యాలను దాచి పెట్టేందుకే కేసీఆర్‌పై ఉద్దేశ్యపూర్వకంగా అక్రమ కేసులు, నోటీసులు పెట్టి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హెచ్చరికలు జారీ చేశారు.తెలంగాణ ఉద్యమ సారథిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొంటూ, అలాంటి నాయకుడిపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఉద్యమ కాలంలో ఎన్నో కేసులు, నిర్బంధాలను గులాబీ సైన్యం ధైర్యంగా ఎదుర్కొందని, ఇప్పటికీ ఎలాంటి భయభ్రాంతులు లేవని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.కేసీఆర్‌పై సిట్ విచారణ పేరుతో జరుగుతున్న రాజకీయ వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, మాజీ సర్పంచ్ పాండు రంగ్, నార్వడే రమేష్, షాబీర్, మతిన్, గణేష్, ప్రవీణ్, గణపతి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు...

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




పెద్దపల్లి టౌన్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వినతులు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ అమలులో ఉన్న కారణంగా అధికారులు అంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారని, అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయాల్సి వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. పురపాలక ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరం ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై మరోసారి పత్రికా ప్రకటన విడుదల చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ తన ప్రకటనలో కోరారు.

# కాంగ్రెస్ సంక్షేమ హామీల అమలు ఎక్కడ..

### మండల మాజీ రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేష్ రెడ్డి...





నాగర్‌కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు కాలేదని మండల మాజీ రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బిజినేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నెల్లికంటి మహేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో భారీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆరు కాదు కదా అర హామీ కూడా ప్రజలకు అందించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాటలతోనే కాలం గడుపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలతో పాటు ఒక తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, వృద్ధాప్య పింఛన్ల విషయంలోనూ పింఛన్‌దారులను తీవ్రంగా నిరాశపరుస్తోందన్నారు.రైతులకు అత్యంత కీలకమైన రైతుబంధు, రైతు భరోసా వంటి పథకాలు సకాలంలో ఒక్క రైతుకైనా క్షేత్రస్థాయిలో అందకపోవడం బాధాకరమని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడిన తెలంగాణలో రైతులను పట్టించుకోని పాలన కొనసాగుతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు.ఇటీవల కాలంలో బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో కేసులు, నోటీసుల పేరుతో తమ అధినేత కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. రాజకీయ కక్షతోనే ఈ చర్యలన్నీ చేపడుతున్నారని, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ దిగజారుడు రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ముద్దం పులిందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై సిట్ నోటీసుల పేరుతో వేధింపులు మొదలుపెట్టారని మండిపడ్డారు. తమ అనుకూల "పచ్చ మీడియా"ను అడ్డుపెట్టుకుని లొట్టపీసు కేసులపై అబద్ధపు కథనాలు సృష్టిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. పనులు చేయలేని పాలకులకు 'కేసీఆర్' అనే మూడు అక్షరాలే లక్ష్యంగా మారాయని విమర్శించారు.చెల్లని కేసులు, డొల్ల నోటీసులతో కొండపైకి బండను ఎక్కించాలని కాంగ్రెస్ ఆపసోపాలు పడుతోందని, ఆకాశంపైకి ఉమ్మేసే వికృత రాజకీయ సాహసాలకు పాల్పడుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజస్వరూపాన్ని చూపే నిలువుటద్దంపై రాళ్లు వేయాలని చూస్తున్నా, ఎవరెన్ని చేసినా కాంగ్రెస్ గ్రాఫ్ పెరగదని స్పష్టం చేశారు. కేసీఆర్ ముద్ర చెరిగేది కాదని, చివరికి న్యాయమే గెలుస్తుందని, కాంగ్రెస్ భూస్థాపితం కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రస్తుత సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్ ఘన విజయం...

### 85 మంది బాల కార్మికులకు విముక్తి...



ఆదిలాబాద్// **ఫిబ్రవరి 01ఆకాంక్ష :** ఆదిలాబాద్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 31 వరకు నెలరోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో జిల్లావ్యాప్తంగా 85 మంది బాల కార్మికులను గుర్తించి రక్షించడంతో పాటు, వారిని తల్లిదండ్రులు మరియు వసతి గృహాలకు చేర్చినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.బాలలు బడులకు అంకితం కావాలన్న లక్ష్యంతో అన్ని శాఖల సమిష్టి కృషితో ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. రక్షించబడిన 85 మంది బాలల్లో 79 మంది బాలురు, 06 మంది బాలికలు ఉన్నారని వివరించారు. వీరిలో 72 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించగా, మిగిలిన 13 మందిని వసతి గృహాలకు తరలించి సంరక్షణకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా బాల కార్మికులను ఉపయోగించుకున్న ఘటనలపై 35 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రక్షించబడిన బాలల్లో 24 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాలబాలికలు ఉండటంతో, వారిని విడతలవారీగా వారి స్వస్థలాలకు తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మొత్తం 81 ఐఆర్ రిపోర్ట్‌లు నమోదు చేసినట్లు తెలిపారు.జిల్లా వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, విద్యాశాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వైద్య శాఖతో పాటు పలు ఎన్జీవోలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ ఆపరేషన్ విజయవంతమైందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు.హోటళ్లు,భవన నిర్మాణ ప్రాంతాలు, ఇటుక బట్టీలు వంటి చోట్ల పనిచేస్తున్న బాలలను గుర్తించి రక్షించడం జరిగిందని తెలిపారు. బాల కార్మికులను రక్షించిన అనంతరం వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, పిల్లలను తప్పనిసరిగా బడులకు పంపించాలని సూచించినట్లు చెప్పారు.నెల రోజుల పాటు సాగిన ఆపరేషన్ స్మైల్‌తోనే పరిమితం కాకుండా, సంవత్సరం పొడవునా జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. బాలల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, బాల కార్మిక వ్యవస్థకు జిల్లాలో ఇకపై చోటు లేకుండా చేయడమే లక్ష్యమని జిల్లా పోలీసు శాఖ స్పష్టం చేసింది.

## నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు...

### మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి....



జడ్చర్ల//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఫిబ్రవరి 28వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ వెల్లడించారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు, ప్రజల భద్రత,శాంతియుత వాతావరణం కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే విధమైన కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. పోలీసు యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, ఇతర వ్యక్తులు లేదా రాజకీయ పార్టీలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టడం వంటి చర్యలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలు చేస్తామని, ఎవరినీ ఉపేక్షించబోమని ఆమె తెలిపారు.శాంతి యుత వాతావరణం కొనసాగాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ చట్టానికి లోబడి వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ కోరారు.

## జనసంద్రంగా ఏడుపాయల ఆలయ ప్రాంతం..

### మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో పోటెత్తిన భక్తులు...





మెదక్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** ఉమ్మడి మెదక్ జిల్లాలో అతి పవిత్రమైన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల దేవస్థానం ఆదివారం భక్తజనంతో జనసంద్రంగా మారింది. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ దుర్గామాత దర్శనార్థం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముందుగా మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాల మధ్య బోనాలు, ఓడిబియాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారి కృప పొందాలని ఆకాంక్షించారు.భారీ రద్దీ కారణంగా సర్వదర్శనానికి సుమారు మూడు గంటల వరకు సమయం పట్టిందని భక్తులు తెలిపారు. అయినప్పటికీ అమ్మవారి దర్శనం లభించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాలంతా భక్తుల నినాదాలు, భక్తిశ్రద్ధతో నిండిపోయింది. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఎండోమెంట్ ఆఫీసర్ ఈవో వీరేశం భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది సహకారంతో క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయ ప్రాంగణంలో క్రమబద్ధతకు చర్యలు తీసుకున్నారు.అయితే భక్తులకు సరిపడా వసతి గదులు లేకపోవడంతో పలువురు చెట్ల కింద వంటలు చేసుకుంటూ కాలం గడపాల్సి వచ్చింది. అలాగే సరైన బస్ సౌకర్యం లేక పోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవిష్యత్తులో భక్తుల సౌకర్యార్థం వసతి, రవాణా ఏర్పాట్లు మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.భక్తుల రద్దీతో ఏడుపాయల ఆలయ ప్రాంతం ఆదివారం భక్తిశ్రద్ధ, ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రత్యేక శోభను సంతరించుకుంది.

## రామాలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...



నాగర్‌కర్నూల్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాఘపౌర్ణమి సందర్భంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ఈ వ్రత కార్యక్రమం సాగిందని ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.కలియుగ ఆరాధ్య దైవమైన విష్ణుమూర్తి అవతారమైన సత్యనారాయణ స్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా భగవంతుని కృపాకటాక్షాలు లభించి సూక్ష్మంలో మోక్షమార్గం సిద్ధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12 మంది దంపతులు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారని తెలిపారు.వ్రతాల అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాల పంపిణీ జరిగింది.మహా మంగళహారతి, వివిధ నక్షత్ర హారతులు, ప్రత్యేక తీర్థ ప్రసాదాల గోష్టి భక్తులను ఆకట్టుకున్నాయి. రామాలయ అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు కందాడై శ్రీనివాసాచార్యులు, కరుణశ్రీతో పాటు అర్థం రవీందర్, మల్లేష్, రమాదేవి, శారద, మన్యపురెడ్డి, గొల్ల రాములు, కాంతయ్య, శ్రీనివాసులు, పాండు, శివ, శంకర్, గిరి, బాలరాజు, సందీప్, పద్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక భక్తిశ్రద్ధలు ప్రదర్శించారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేసిన మోడీ కేంద్ర బడ్జెట్...

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం...

నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆచరణలో నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి. నరసింహ తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి అవసరమైన నిధులు కేటాయించడంలో కేంద్రం నిర్లక్ష్య ధోరణి అవలంబించిందని, ఇది పేదల పట్ల ఉన్న వైఖరిని స్పష్టంగా చూపుతోందని ఆయన అన్నారు.దేశ వ్యాప్తంగా గ్రామీణ కూలీలకు సంవత్సరానికి 125 రోజులు ఉపాధి కల్పించాలంటే కనీసం మూడు లక్షల కోట్ల రూపాయల నిధులు అవసరమని ఆయన గుర్తు చేశారు. అయితే దీనికి భిన్నంగా కేవలం 95 వేల కోట్ల రూపాయలనే బడ్జెట్‌లో కేటాయించడం ద్వారా 'గరీబీ హటావో' అనే నినాదం బూటకమని తేలిపోయిందని విమర్శించారు. ఈ మేరకు కేంద్రం కేటాయించిన నిధులు పాత బకాయిల చెల్లింపులకు కూడా సరిపోవని, కొత్త పనుల ప్రారంభానికి ఎలాంటి అవకాశం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది మంది కూలీలు జీవనాధారం పొందుతున్నారని, అలాంటి కీలక పథకాన్ని నిధుల కొరత పేరుతో నిర్వీర్యం చేయడం ప్రజావ్యతిరేక చర్యగా ఆయన అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరిగే ప్రమాదం ఉందని, దీని ప్రభావం వ్యవసాయ కార్మికులు, పేద కూలీలపై తీవ్రంగా పడుతుందని తెలిపారు.ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం కూలీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పి. నరసింహ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన, మండల మండలాన కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనను ఉధృతం చేయాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 2న అన్ని మండల కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రత్యేకంగా వి.రాంజీ బిల్లును రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కూలీలందరూ ఆందోళనల్లో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులను పెంచి గ్రామీణ కూలీలకు భరోసా కల్పించక పోతే ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హెచ్చరించింది.

## అంబటి ఇంటిపై దాడి ఘటనపై హైకోర్టు సీరియస్

### అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడి చేసిన ఘటనపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.




వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడి చేసిన ఘటనపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అంబటి రాంబాబు కుటుంబానికి 24 గంటల భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తమ ఇంటిపై దాడి చేయడంపై అంబటి రాంబాబు భార్య విజయలక్ష్మి హైకోర్టులో వేసిన హౌస్ మోషన్ పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి వచ్చేవరకూ ఆయన ఫ్యామిలీకి భద్రత ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొంది.

# ఆరు గ్యారంటీలు గోవిందా...

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ విమర్శలు....



నాగర్ కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై అనవసరమైన కేసులు పెట్టి విచారణల పేరుతో వేధించడం సరికాదని మాజీ ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ టౌన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాసంక్షేమాన్ని విస్మరించి రాజకీయ కక్షతోనే కేసీఆర్ కుటుంబంపై లేనిపోని ఆరోపణలు, తప్పుడు కేసులు మోపుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు. కల్యాణ లక్ష్మి గోవిందా, తులం బంగారం గోవిందా, నిరుద్యోగ భృతి గోవిందా, ఇంటికో ఉద్యోగం గోవిందా అంటూ 420 హామీలుగా ప్రజలను మభ్యపెట్టారని పద్యరూపంలో ఎద్దేవా చేశారు.ప్రజలకు మేలు చేసే పథకాలపై దృష్టి పెట్టకుండా కేసీఆర్‌పై కేసులకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయడంలో విఫలమైన ఈ ప్రభుత్వం పూర్తిగా ప్రజావ్యతిరేకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా కేసీఆర్ పాలనలో రైతులు రాజుల్లా గౌరవంగా ఉన్నారని, ప్రస్తుతం మాత్రం రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎరువుల కోసం నిలబడి అలసిపోవాల్సి వస్తోందని, ఇది రేవంత్ రెడ్డి పాలనకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి పెరిగిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలు చీదరించుకునే స్థాయికి పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అనవసరమైన తప్పుడు కేసులను పక్కన పెట్టి సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించి ప్రజలకు న్యాయం చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాలెం గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, కాశిరెడ్డి చంద్రారెడ్డి, బుర్రి సుదర్శన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఖదీర్, భగవంతు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు.



# బీసీలంతా ఏకం కావాలి... బీసీ ఐక్యత చాటాలి...



నాగర్ కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** బీసీల హక్కుల సాధనకు ఐక్యతే మార్గమని, సమిష్టి పోరాటంతోనే బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీసీ నాయకులు పిలుపునిచ్చారు.బిజినపల్లి మండల కేంద్రంలో బీసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల్లో బీసీ సంఘాన్ని విస్తృతంగా బలోపేతం చేయడం, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం, బీసీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం, మండల కమిటీని పటిష్టంగా నిర్మించడం, నెల నెలా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలు చేశారు.సమావేశానికి మండల అధ్యక్షులు వేముల సత్యశీల సాగర్ అధ్యక్షత వహించగా, గౌరవ అధ్యక్షులు దాసర్ల వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల సమస్యలు పరిష్కారానికి సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సంఘ నిర్మాణం బలపడితేనే సామాజిక, ఆర్థిక హక్కులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంతటి రాజేందర్ గౌడ్, వంగ రామన్ గౌడ్, అస్కని రమేష్ సాగర్, మారేపల్లి శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జజాల ఆంజనేయులు, కలుమూరి చిన్నయ్య సాగర్, నారాయణ, చిర్ణం శివయ్య యాదవ్, జి. గోపాల్, ఉదయ్, ఇండ్ల మల్లికార్జున్, మ్యాకల యాదయ్య, కుమ్మరి సాంబాశివ, షాసాని సంతోష్ సాగర్, అబ్బ కర్ణాకర్, వేముల పాండు, పాపని నరేందర్, అమీకే భగవంత్ గౌడ్, పెంటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ....



నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర గల ఆకారపు శివాలయంలో ఆదివారం నాడు శివదీక్ష స్వాములకు మడితో కూడిన అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఆకారపు వంశీయులు మరియు వారి కుటుంబ సభ్యులు మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రతిరోజు శివ దీక్ష స్వాములకు మధ్యాహ్నం శివదీక్ష గురు స్వామి వండిన మడితో కూడిన అన్న ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకారపు శంకరయ్య,విశ్రాంత ఉపాధ్యాయుడు బి.వేణు గోపాల్,రామస్వామి, బద్రీనాథ్,శ్రీనాథ్,ఓంకార్, సత్యనారాయణ, రవికుమార్,శరత్, నరసింహ స్వామి, గౌడ్,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు

# మిడ్జిల్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...




జడ్చర్ల//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్‌పై అనవసరమైన కేసులు, విచారణల పేరుతో రాజకీయ కక్ష సాధింపుకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నంగా ఈ చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, పాలన చేతగాక పోవడంతో ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని రాజకీయ వేధింపులు కొనసాగిస్తోందని అన్నారు.కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై రాజకీయ దాడులు కొనసాగితే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఎం. బాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, గంజి కృష్ణ ఆచారి పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

# జడ్చర్లలో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ...

## కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన...



జడ్చర్ల//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగాయి. మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి నాయకత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా కేంద్రంగా ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు చేతబట్టి సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే కేసీఆర్‌పై సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపుతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రెండేళ్లుగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ తేలకపోయినా విచారణ పేరుతో సాగదీస్తూ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. ప్రభుత్వంలో ఉన్న స్కాంలు, మంత్రుల మధ్య జరుగుతున్న పంచాయతీలు బయటపడుతున్న ప్రతిసారి కేసులు, నోటీసులు అంటూ హడావుడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మళ్లీ తెరపైకి తెచ్చారని, తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఈ ప్రయత్నాలన్నీ చేస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాత్రం ప్రభుత్వానికి శ్రద్ధ లేదని, ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. స్కాంలు చేయడం, ఢిల్లీకి సూట్‌కేసులు పంపడం స్వలాభం కోసం జేబులు నింపుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిసారీ కేసులు, నోటీసులు అంటూ బెదిరింపులకు పాల్పడుతోందని డా. లక్ష్మారెడ్డి అన్నారు. కేటీఆర్, హరీష్ రావుల తర్వాత ఇప్పుడు కేసీఆర్ నే విచారణకు పిలవడం దానికి నిదర్శనమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ, అయినా రెండేళ్లుగా ఒక్క కేసులోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు నిరూపించలేకపోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా చేసిందేమీ లేదని, ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. తొమ్మిదిన్నర ఏండ్ల పాటు ముఖ్యమంత్రిగా తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టారని చెప్పారు. పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వం సమర్పించిన నివేదికలో కూడా తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుల ఫలితాల వల్లే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందని పార్లమెంట్ సాక్షిగా బీజేపీనే చెప్పిందన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు విషయం ఏమీ లేదని, అంతా ఉత్తదేనని ఆయన స్పష్టం చేశారు. సిట్ నోటీసులు ఇచ్చినందుకే కేసీఆర్ గారు బాధ్యతాయుతంగా విచారణకు హాజరయ్యారని చెప్పారు. కేసులు, నోటీసుల డ్రామాలు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిజంగా ప్రజల కోసం పని చేయాలని సూచించారు. రైతులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, పరిపాలన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రావట్లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే రాష్ట్రంలో ఈ దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ప్రజలను పరిపాలన గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, మరోసారి ఇలాంటి చర్యలు కొనసాగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని డా. లక్ష్మారెడ్డి అన్నారు. కొత్త ఉద్యమం ప్రారంభమవుతుందని, ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను గట్టిగా వ్యక్తం చేశారు.

# అర్ధరాత్రి నోటీసులు ప్రజాస్వామ్యానికి మచ్చ...

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కక్షే...

## ఫోన్ ట్యాపింగ్ పేరుతో ప్రతిపక్షంపై వేధింపులు..

## బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..






గోదావరిఖని//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాత్రి 9 గంటలకు మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఇంటికి వెళ్లి సిట్ అధికారులు నోటీసులు అంటించడాన్ని ఆయన తప్పు పట్టారు.రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు, నోటీసులతో వేధింపులకు దిగుతోందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సాకుగా చేసుకుని కేసీఆర్ ప్రతిష్టను దెబ్బ తీయాలనే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి స్టంట్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్షంపై దాడులు చేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ కక్షపూరిత పాలన సాగుతోందని మండిపడ్డారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్న ప్రజలు ఈ పరిణామాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి, నాయకులు గోపు అయిలయ్య యాదవ్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, పర్లపల్లి రవి, మురళీధర్ రావు, గుంపుల లక్ష్మి, రమ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

# కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతికి చిహ్నం...

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్...

## నాట్య మయూరి ఉజ్వలకు ఘన సన్మానం...



గోదావరిఖని//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతికి నిజమైన ప్రతీకగా నిలుస్తుందని గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన నృత్య ఖని వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వల (నాట్య మయూరి ఉజ్వల)ను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుంచి 30 మంది నృత్య కళాకారులను ఎంపిక చేయగా, పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఉజ్వల ఆ ప్రదర్శనకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఢిల్లీలో జరిగిన ఆ నృత్య ప్రదర్శన విజయవంతమై ప్రముఖుల ప్రశంసలు అందుకోవడం మన ప్రాంతానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. సంప్రదాయ కళలు క్రమంగా మరుగున పడుతున్న ఈ కాలంలో, కూచిపూడి నృత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉజ్వల చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కూచిపూడి నృత్యంలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన ఉజ్వల, గత రెండు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలో 'నృత్య ఖని' పేరుతో వందలాది మంది విద్యార్థులకు కూచిపూడి నృత్యంలో శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు. నృత్య ప్రదర్శనల్లో ఉజ్వల యొక్క అభినయం అద్భుతంగా ఉంటుందని కొనియాడారు.భవిష్యత్తులో ఉజ్వల మరిన్ని నృత్య ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్రానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని గడ్డం శ్యామ్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి పెద్దులు, నిర్మలాదేవి, తగరపు శంకర్, రమేష్‌తో పాటు పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 202526లో కాంతారెడ్డి మైన్స్‌కు ప్రథమ బహుమతి....





వెల్దుర్తి/**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి లో గత సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన నిర్వహించిన గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో భాగంగా మైన్స్ ఎన్విరాన్మెంట్ కన్సర్వేషన్ వీక్202526 సంవత్సరానికి గాను విజయవాడ రీజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి కాంతారెడ్డి మైన్స్ కు ప్రతిష్టాత్మకమైన మొదటి బహుమతి లభించింది.ఈ బహుమతిని ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంతారెడ్డి మైన్స్ తరఫున మానవ పాటి సుధీర్ రెడ్డి స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణ, ఖనిజ వనరుల సుస్థిర వినియోగం, గనుల నిర్వహణలో ఉత్తమ ప్రమాణాలు పాటించినందుకు ఈ అవార్డు లభించడం విశేషమని నిర్వాహకులు తెలిపారు.మన కర్నూలు జిల్లాలోనే ఉన్న కాంతారెడ్డి మైన్స్‌కు ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఇది జిల్లా గనుల రంగానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని స్థానికులు ఆకాంక్షించారు.పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, గనుల రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న కాంతారెడ్డి మైన్స్‌కు ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడుతూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ 2026 సామాన్యులకు మేలు చేసే బడ్జెట్...

## వేముల నరేందర్ రావు..



నాగర్‌కర్నూల్/**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్2026 సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతులు, యువతకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు అన్నారు. క్యాన్సర్ మందులు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను రాయితీలు ప్రజలకు ఊరటనిస్తాయని తెలిపారు. మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ఐటీ రిటర్న్ సులభతరం చేయడం, విద్యావైద్య అవసరాలపై టీసీఎస్ తగ్గించడం స్వాగతార్హమన్నారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా దేశీయ పరిశ్రమలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. మొత్తం మీద వికసిత్ భారత్ లక్ష్యానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని స్పష్టం చేశారు.

# యూనియన్ బడ్జెట్ ప్రజావిరోధి సిపిఐ..



నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 01ఆకాంక్ష :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో కార్మికులు, రైతులు, యువత, విద్యారంగం, సామాన్య ప్రజల అత్యవసరాల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ విమర్శించారు.కోట్లాదిమంది నిరుద్యోగ యువత సమస్యలు, విద్యారంగ అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా తెలంగాణకు రావాల్సిన నిధులను కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని, ఇది తెలంగాణపై బీజేపీకి ఉన్న వైఖరిని వెల్లడిస్తోందన్నారు. బడ్జెట్ ప్రసంగ సమయంలో బీజేపీ సభ్యులు పదే పదే చప్పట్లు కొట్టడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. మొత్తం మీద ఈ బడ్జెట్ కార్పొరేట్లకు వరాలుగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలకు శాపంగా మారిందని ఆయన అన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com